VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628194, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 349, పేజీలు - 08

మంగళవారం, మే 13, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## భారత్ వైపు కన్నెత్తి చూస్తే పాతాళానికి తొక్కుతాం

2లో..

**- పాకిస్థాన్‌కు ప్రధానమంత్రి మోదీ స్ట్రాంగ్ వార్నింగ్**



## పాకిస్థాన్ మరోసారి కాల్పుల ఉల్లంఘన.?

**- డ్రోన్ల దాడి, అడ్డుకున్న భారత్ రక్షణ వ్యవస్థ**

2లో..



# గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

**- సొనాటా సాఫ్ట్‌వేర్ క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**- సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్**

**- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటన - ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ఏఐని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణం అన్నారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ రంగంతో పాటు లైఫ్ సైన్సెస్ రంగం, ఇంకా పలు రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌కు హబ్‌గా మారిందన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ ఉద్యోగులు, యాజమాన్యం, అందరికీ అభినందనలు తెలిపారు.

### అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం

హైదరాబాద్ ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారింది. మైక్రోసాఫ్ట్, హెచ్సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను మన వద్ద విస్తరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే మరోవైపు పరిశ్రమలకు మద్దతిస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది.

### రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు

డిసెంబర్ 2023 నుంచి ఇప్పటివరకు తెలంగాణకు కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు తేవడంతో పాటు రాష్ట్రంలో 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించాం. 2025లో

2లో..

# వీరేనా ఆ నలుగురు.?

**- పదవులు ఉంటాయా.? ఉండవా.? - మంత్రుల గుండెల్లో దడ**



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ విస్తరణకు సిద్ధమయ్యారు. వచ్చే నెలలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఇది ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ నేతలను పక్కన పెట్టి మరీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు, ఎవరికీ సీనియర్ నేతలన్న వారికి మంత్రి పదవులు దక్కలేదు. ఎన్నోఏళ్లుగా తాము పార్టీని నమ్ముకుని ఉంటే తమకు విషయంలో ఇలా జరిగిందేమిటి? అనేక మంది సీనియర్ నేతలు నొచ్చుకున్నారు. బయటపడకపోయినా మనసులో మాత్రం అసంతృప్తిగానే ఉంటున్నారు. దీంతో విస్తరణలో అయినా తమకు స్థానం దక్కుతుందేమోనని భావిస్తున్నారు.

### యువత అయితే..

చంద్రబాబు ఒకరకంగా యువకులను మంత్రులుగా చేసి పాలనను పరుగు పెట్టించాలని భావించారు. కొందరయితే భవిష్యత్ లో లోకేష్ నాయకత్వం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న టాక్ కూడా బలంగా వినిపించింది టాలెంట్ కన్నా, సీనియారిటీ కన్నా కొత్త వాళ్లకు అవకాశమివ్వడంలో మర్మం తెలియక అనేక మంది పార్టీ కార్యకర్తలు కూడా ఒకరకంగా ఇలా ఎందుకు జరిగిందబ్బా? అని తమలో తాము ప్రశ్నించుకున్నారు. కానీ ఎవరికి సరైన సమాధానం మాత్రం దొరకలేదు. నిర్దాక్షిణ్యంగా చంద్రబాబు సీనియర్లను పక్కన పెట్టడం గతంలో ఎన్నడూ జరగకపోవడంతో దీనికి కారణాలేమిటన్న దానిపై లోతుగానే తెలుసుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఏడాదిలోనే వారిలో కొందరికి సీన్ లేదని అర్థమయింది.

### వైసీపీ విమర్శలకు..

తమ శాఖలపై పట్టు సంపాదించుకోవడం మాట అటుంచి కనీసం వారికి అప్పగించిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు కొంత ఆందోళన చెందుతున్నారని తెలిసింది. జిల్లాల్లోనూ, నియోజకవర్గాల్లో నేతల మధ్య, కూటమి నేతల మధ్య సయోధ్యకు కూడా వీరు ప్రయత్నించడం లేదని, కొందరు

2లో..

## రాష్ట్ర అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**- కవిత సూటిప్రశ్నలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ భూములను రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ ఎక్స్‌చేంజ్‌లో పెట్టిందని, నష్టం వస్తే భూముల భవితవ్యం ఏమిటని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ భూములను స్టాక్ మార్కెట్లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. టీజీఐఐసీ పరిధిలో లక్షా 75 వేల ఎకరాలను తాకట్టు పెట్టే కుట్రపూరిత స్కెచ్ వేశారని రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. తన దగ్గర నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని కవిత స్పష్టం చేశారు.

**- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చేందుకు రహస్య జీవో**

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఉదయం

2లో..

## భారత్ అనుకున్నదొకటి.. తర్వాత చేసిందొకటి

**- ఎయిర్ మార్షల్ సంచలన వ్యాఖ్యలు**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాశ్మీర్ లో పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పై దీన్ని నడిపిస్తున్న వారిలో కీలకమైన ఎయిర్ మార్షల్ ఏకే భార్తి కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు ఆపరేషన్ మొదలుపెట్టిన లక్ష్యం వేరని, కానీ ఆ తర్వాత పాకిస్తాన్ తీరుతో దాన్ని మార్చుకోవాల్సి వచ్చిందని, కాబట్టి ఆ తర్వాత జరిగిన నష్టానికి ఆ దేశానిదే బాధ్యతని ఆయన క్లారిటీ ఇచ్చారు.

2లో..

## మరింత ముందుగా నైరుతి రుతుపవనాలు

**- కూల్ న్యూస్ చెప్పిన ఐఎండీ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న టైంలో ఐఎండీ గుడ్ న్యూస్ చెప్పింది. అనుకున్న టైం కంటే ముందే రుతుపవనాలు వచ్చేస్తున్నట్టు వెల్లడించింది. ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు నిజంగా ఇది మంచి గుడ్ న్యూస్. మే 30 నాటికి దేశంలోకి రుతుపవనాలు వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కానీ అంతకంటే ముందుగానే వచ్చేస్తున్నట్టు మారిన వాతావరణం బట్టీ ఐఎండీ స్పష్టం చేసింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగా అనుకున్న అంచనాలు కంటే నాలుగు రోజులు ముందుగానే వచ్చేస్తున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. మే 15 తర్వాత అండమాన్

2లో..

## రైతులు చస్తున్నా అందాల పోటీలలో మునిగి తేలుతున్నారు

**- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న రైతన్నల కష్టం మాత్రం తీరడం లేదు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి, పంటలు పండించి ధాన్యపు రాశులను మార్కెట్ కు తరలించిన సకాలంలో కొనుగోలు చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క అకాల వర్షాలు,

2లో..

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

**- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**- పిఠాపురం నియోజకవర్గానికి చెందినద ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో పవన్ భేటీ**

**- విశిష్ట సేవలు అందించిన 8 మంది నర్సులకు సత్కారం**

**- వైద్యరంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివన్న డిప్యూటీ సీఎం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** నర్సులు ఎంతో మంది రోగుల ప్రాణాలను కాపాడుతున్నారు వారి సేవలను ఎవరూ మర్చిపోలేమన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. కరోనా వంటి క్లిష్ట సమయంలో వారు ప్రాణాలను లెక్క చేయకుండా పనిచేశారని నర్సుల సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశమయ్యారు. వారి సేవలకు గుర్తింపుగా ఎనిమిది మంది

2లో..

## కాల్పుల విరమణకు, వాణిజ్యానికి సంబంధం లేదు

**- ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన భారత్**

2లో..



# బీజేపీ అధ్యక్ష పదవి రాని ఫ్రస్టేషన్‌లో ఈటల



**- అందుకే సీఎంపై విమర్శలన్న టీపీసీసీ చీఫ్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రవ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి, పాలనా విధానాలపై ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ సైకో, శాడిస్ట్ అంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఈటల చేసిన ఈ కామెంట్స్‌పై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని ఎంపీ ఈటలను హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర

2లో..

## కాల్పులు ఉండవు, తప్పులు జరగవు

**- డీజీఎంఓ స్థాయి చర్చల్లో పాకిస్థాన్ అంగీకారం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతదేశం, పాకిస్తాన్ మధ్య కాల్పులు ఉండకూడదని దూకుడు చర్యలకు అడ్డుకట్ట వేయాలని 2025 మే 12 సాయంత్రం 5 గంటలకు జరిగిన డీజీఎంఓల చర్చల్లో నిర్ణయం తీసుకున్నారు. ఇరుపక్షాలు నుంచి ఒక్క బులెట్ కూడా సరిహద్దులు దాటడానికి లేదని ఒకరిపై ఒకరు దూకుడుగా, శత్రుత్వం పెంచుకునే చర్యలు చేపట్టకూడదని తీర్మానించారు. ఇదే కంటిన్యూ అయ్యేలా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. సరిహద్దులు, దానికి ఆనుకొని ఇతర ప్రాంతాల నుంచి బలగాలు వెనక్కి రప్పించడంపై కూడా మాట్లాడుకున్నారు. చర్చల సారాంశాన్ని భారత్ ఆర్మీ తన అధికారిక ట్విట్టర్‌లో పెట్టింది. ఆపరేషన్ పహల్గామ్ తర్వాత ఇరు దేశాలు కాల్పుల విరమణ ప్రకటించిన రెండు రోజుల తర్వాత, సోమవారం సాయంత్రం భారతదేశం, పాకిస్తాన్ డైరెక్టర్

2లో..

# పాతాళానికి తొక్కుతాం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జాతిని ఉద్దేశించిన ప్రధానమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఏం చేయగలమో శాంపిల్ చూపించామని ప్రధానమంత్రి మోదీ అన్నారు. బుద్ధుడు జన్మించిన దేశంలో శాంతికే తొలి ప్రాధాన్యత ఉంటుందని కానీ దాన్నే చేతకానితనంగా చూస్తే మాత్రం ఎంత దూరమైన వెళ్తామని వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం దాడి తర్వాత జరిగిన పరిణామాలు, పాకిస్థాన్ చేసిన దుశ్చర్యలను ప్రజల ముందు ఉంచారు. "భారత్ దాడిలో హతమైన ఉగ్రవాదులకు సైన్యంలోని ఉన్నత స్థాయి అధికారులు వీడ్కోలు చెప్పడమేంటీ? ఇంతకంటే రుజువులు ప్రపంచానికి కావాలా." అని ప్రధాని మోదీ అన్నారు.

### విఫలమైన తర్వాతే పాకిస్తాన్ కాళ్ల బేరానికి వచ్చింది

ప్రపంచవ్యాప్తంగా సాయం కోసం అభ్యర్థించి విఫలమైన తర్వాత పాకిస్థాన్ భారత డీజీఎంఓని సంప్రదించింది. అప్పటికే భారీ స్థాయిలో ఉగ్రవాద మౌలిక స్థావరాలను నాశనం చేశాంబీ మేము ఉగ్రవాదులను చంపాం. వారి ఉగ్రవాద కేంద్రాలను పూర్తిగా నాశనం చేశారు. కాబట్టి ఉగ్రవాదం, సైన్యం ఉల్లంఘనలకు పాల్పడదని పాకిస్తాన్ హామీ ఇచ్చినప్పుడే వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నాము" అని ప్రధాని చెప్పారు.

### పాకిస్తాన్ ప్రతీకారంతో అసలు విషయం వెలుగు చూసింది

భారతదేశం సైనికచర్య తర్వాత, పాకిస్తాన్ ఉలిక్కిపడింది. ఉగ్రవాదంపై భారతదేశం తీసుకుంటున్న చర్యకు మద్దతు ఇవ్వడానికి బదులుగా, పాకిస్తాన్ భారతదేశంపై దాడి చేయడం ప్రారంభించింది. వారు మన పాఠశాలలు, గురుద్వారాలు, దేవాలయాలు, పౌరులు, సైనిక మౌలిక సదుపాయాలపై దాడి చేశారు. ఇది చివరికి పాకిస్తాన్ అసలు స్వరూపాన్ని బహిర్గతం చేసింది. పాకిస్తాన్ క్షిపణులు, డ్రోన్లు భారతదేశ రక్షణ వ్యవస్థలోకి ఎలా చొచ్చుకొని రాలేకపోయాయో ప్రపంచం చూసింది. పాకిస్తాన్ మన సరిహద్దులపై దాడి చేయడానికి సిద్ధమైంది, కానీ మేము వారి ప్రధాన స్థావరంపై దాడి చేశాము. పాకిస్తాన్ డ్రోన్‌లను గడ్డి పోచల్లా పేల్చేశాం." అని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్తాన్‌ను హెచ్చరిస్తూ, "నీళ్ళు, రక్తం కలిసి ప్రవహించవు. అణ్వాయుధాల ముసుగులో ఉగ్రవాదాన్ని సహించము. ఎటువంటి అణ్వస్త్ర బెదిరింపులను సహించము" అని ప్రధాని మోదీ అన్నారు.

### ఉగ్రవాదులను, వారి యజమానులను వేర్వేరు సంస్థలుగా చూడము

"ఉగ్రవాదులను, వారి యజమానులను మేము వేర్వేరుగా చూడము. ఉగ్రవాదంపై పోరాటంలో కొత్త రూపురేఖలు గీసుకున్నాము. భారతదేశంపై ఉగ్రవాద దాడి జరిగితే, మేము తగిన సమాధానం ఇస్తాము. మన పౌరులను ఈ దాడుస నుంచి రక్షించుకోవడానికి మేము నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటూనే ఉంటాము. యుద్ధభూమిలో మేము చాలా సార్లు పాకిస్తాన్‌ను ఓడించాము. అన్ని ప్రాంతాల్లో శక్తిని చూపాం." అని ప్రధానమంత్రి మోదీ అన్నారు.
ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ఈ రోజు నేను ప్రపంచ సమాజానికి కూడా చెబుతాను, నేను పాకిస్తాన్‌తో మాట్లాడితే అది ఉగ్రవాదం, పీఓకే గురించి మాత్రమే" అని అన్నారు.

### ఉగ్రవాదులపై భారత్ కచ్చితమైన దాడి చేసింది

"భారత దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, వారి శిక్షణా కేంద్రాలపై కచ్చితమైన దాడి చేశాయి. భారతదేశం ఇంత పెద్ద నిర్ణయం తీసుకోగలదని ఉగ్రవాదులు కలలో కూడా ఊహించలేదు, కానీ దేశం ఐక్యంగా ఉన్నప్పుడు, నేషన్ ఫస్ట్, అనుకున్నప్పుడు బలమైన నిర్ణయాలు తీసుకోగలుగుతాం, చేసి చూపించాం" అని ప్రధాని మోదీ అన్నారు.

# పాకిస్థాన్ మరోసారి కాల్పుల ఉల్లంఘన.?

శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) జమ్ముకశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి డ్రోన్ల కదలికలు మరోసారి కలకలం రేపాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగించిన కొద్ది నిమిషాల వ్యవధిలోనే జమ్ములోని సాంబా ప్రాంతంలో అనుమానాస్పద డ్రోన్లు కదలాడాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు మన క్షిపణి రక్షణ వ్యవస్థ ద్వారా ఆ డ్రోన్‌లను కూల్చివేశాయి. ప్రస్తుతం సాంబా సెక్టారులో బ్లాకౌట్ అమలవుతోంది. సోమవారం రాత్రి ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన కొద్దిసేపటికే సాంబా సెక్టార్‌లోని సరిహద్దు ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ డ్రోన్లు కనిపించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సరిహద్దు భద్రతా దళాలు ఈ డ్రోన్ల కదలికలను గుర్తించాయి. ఈ డ్రోన్ల చొరబాటును ధృవీకరించే వీడియో ఫుటేజ్ కూడా లభ్యమైంది. ఈ ఘటనతో సరిహద్దు వెంబడి నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు. గత కొన్నిరోజులుగా పలుమార్లు ఈ ప్రాంతంలో పాకిస్థాన్ వైపు నుంచి డ్రోన్లు ప్రవేశించిన ఘటనలు నమోదయ్యాయి. ఆయుధాలు, మాదకద్రవ్యాలను జారవిడిచేందుకు, భారత సైనిక స్థావరాలపై నిఘా పెట్టేందుకు పాకిస్థాన్ డ్రోన్లను ఉపయోగిస్తోందని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. సాంబా సెక్టార్‌లో డ్రోన్లను గుర్తించిన వెంటనే భద్రతా బలగాలు అప్రమత్తమై ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి.

# గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో జరిగిన ఆర్థిక సదస్సులో పాల్గొని తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా నిలిచింది. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతలు, ద్రవ్యోల్బణం ఉద్యోగాల సృష్టి, పన్నుల వసూళ్లలో నంబర్ వన్ గా నిలిచాం.

### ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ

66 లక్షల స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోంది. హైదరాబాద్ ట్రాఫిక్ విధుల నిర్వహణలో ట్రాన్స్‌జెండర్ స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఫ్యూచర్ సిటీలో ఏఐ నగరం, డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ వేదికగా జరుగుతున్నాయి. మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లను రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. తెలంగాణ రైజింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం రెండూ జరుగుతున్నాయి. ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నాం. హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి. రాష్ట్ర విజయాలను ప్రపంచానికి చూపాలని' కోరారు.

### ఇన్వెస్టర్లకు ప్రభుత్వం సహకారం, ప్రోత్సహకాలు

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనతో పాటు మహిళలు, రైతులు అన్ని వర్గాల వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు రేవంత్ రెడ్డి.

దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలుస్తోందని ప్రజా ప్రభుత్వంలో హామీల అమలు చేసి తీరుతామని చెప్పారు. పెట్టుబడుదారులకు హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిందని ఇన్వెస్టర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తుందని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

# భారత్ అనుకున్నదొకటి.. తర్వాత చేసిందొకట

డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, వైస్ అడ్మిరల్ ఎఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ ఎస్ఎస్ శారద తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ తో పాటు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని, అయితే ఆ తర్వాత వారికి జరిగిన నష్టానికి మాత్రం ఆ దేశానిదే బాధ్యతని ఎయిర్ మార్షల్ ఏకే భార్తి తెలిపారు.

వాస్తవానికి తమ పోరాటం ఉగ్రవాదులతో, వారి మౌలిక సదుపాయాలతో జరిగిందని ఆయన వెల్లడించారు. పాకిస్తాన్ సైన్యంతో కాదన్నారు. అందుకే మే 7న తాము ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి చేసినట్లు పేర్కొన్నారు. అయితే పాకిస్తాన్ సైన్యం ఉగ్రవాదుల వైపు మొగ్గు చూపడం విచారమని ఆయన తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పోరాటాన్ని తమ పోరాటంగా మార్చుకుందన్నారు. అందుకే తాము ప్రతీకారం తీర్చుకోవడం అవసరమైందన్నారు. పాకిస్తాన్ చవిచూసిన నష్టాలకు వారిదే బాధ్యతన్నారు. మరోవైపు భారత దేశ వైమానిక రక్షణ వ్యవస్థ దేశాన్ని రక్షించే గోడలా నిలిచిందని ఆయన తెలిపారు. ఇరుదేశాల మధ్య సైనికాధికారుల చర్చల నేపథ్యంలో మరోసారి యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత సాయుధ దళాలు దేశంలోని పౌర, సైనిక మౌలిక సదుపాయాలకు జరిగే నష్టాన్ని తగ్గించగలిగాయని ఎయిర్ మార్షల్ భారతి గుర్తుచేశారు.

# మరింత ముందుగా నైరుతి రుతుపవనాలు

నికోబార్ దీవులకు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేశారు. కానీ ఇప్పుడు ఉన్న అనుకూల వాతావరణం చూస్తే ఈ రెండు రోజుల్లోనే వర్షావరణం ప్రారంభంకానుందని స్పష్టమవుతుంది.రేపు లేదా ఎల్లుండి ఉదయం అండమాన్‌కు తాకనున్న రుతుపవనాలు 25 తర్వాత ఎప్పుడైనా కేరళను తాకబోతున్నాయి. ఇప్పుడు ఉన్న అంచనాల ప్రకారం ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడతాయని చెబుతున్నారు. చాలా ప్రాంతాల్లో గతేడాది కంటే ఎక్కువ వర్షాలు పడతాయని లెక్కలు వేస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉక్కపోత మధ్య భారత వాతావరణ శాఖ పెచ్చిన గుడ్ న్యూస్ రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం నింపింది. కేరళలో రుతుపవనాల రాక భారతదేశంలో వర్షాకాలం ప్రారంభంగా పరిగణిస్తారు. వ్యవసాయానికి ఈ సీజన్ చాలా ముఖ్యమైంది. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న వస్తాయి. కానీ ఈసారి మాత్రం చాలా ముందుగానే వస్తున్నట్టు వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.2020 సంవత్సరంలో భారతదేశంలో జూన్ 1న, 2021 సంవత్సరంలో జూన్ 3న, 2022 సంవత్సరంలో మే 29న, 2023 సంవత్సరంలో జూన్ 8న, 2024 సంవత్సరంలో మే 30న రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. ఇప్పుడు మాత్రం వారం రోజులు ముందుగానే వస్తున్నట్టు లెక్కలు వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని రోజులుగా భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ దంచి కొడుతోంది. సాయంత్రం నాలుగు తర్వాత ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు భయభ్రాంతులకు గురి చేస్తోంది. ఈ అకాల వర్షాలు రైతులకు చాలా నష్టం కలిగించాయి. ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

# కాల్పులు ఉండవు, తప్పులు జరగవు

జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓలు) సమావేశం జరిగింది. భారత సైన్యం డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, పాకిస్తాన్ ఆర్మీ డీజీఎంఓ మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లా ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న హాట్‌లైన్ ద్వారా డిస్కషన్స్ జరిగాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించబోమని తప్పులు ఇకపై జరగవని పాకిస్తాన్ సైన్యం నుంచి ఎలాంటి దూకుడు చర్యలు ఉండవని పాకిస్తాన్ డీజీఎంఓ తెలియజేసినట్లు ఇండియన్ ఆర్మీ వర్గాలు తెలిపాయి. చర్చల సమయంలో పాకిస్తాన్ బాడీ లాంగ్వేజ్ చాలా డిఫెన్స్ మోడ్‌లో ఉందని అధికారులు అంటున్నారు. అందుకే పాకిస్తాన్ దూకుడుగా వెళ్లేందుకు అవకాశం లేదనే చర్చ నడుస్తోంది. శనివారం నాడే చివరిగా భూమిపై, గాలిలో, సముద్రంలో అన్ని ప్రాంతాల్లో కాల్పులు జరపకూడదని భారతదేశం పాకిస్తాన్ ఓ ఒప్పందానికి వచ్చాయి.

# బీజేపీ అధ్యక్ష పదవి రాని ఫ్రస్టేషన్‌లో ఈటల

అధ్యక్ష పదవి దక్కలేదనే ఫ్రస్టేషన్‌తోనే ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డిని దూషిస్తున్నారన్నారు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఈటల సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఈటల తెలంగాణను ఆర్థికంగా దివాలా తీయించారని టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.హైడ్రా గురించి మాట్లాడే ఈటల రాజేందర్‌కు లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో దేవాదాయ శాఖ భూములు కబ్జా చేసిన కేసును మరిచిపోయారా? అని ప్రశ్నించారు. బీసీ బిడ్డగా కేసీఆర్ అడుగులకు మడుగులు ఒత్తిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో చేతకాని, దద్దమ్మ మంత్రిగా ఉన్న ఈటలకు రాజేందర్‌కు రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు, అర్హత లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పడిపోతుందే చెప్పాలని నిలదీశారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ పడిపోతుందా? ప్రశ్నించారు. తెలంగాణను దివాలా తీయించిన కేసీఆర్ అలీబాబా 40 దొంగల్లో ఈటల ఒకరని ఘాటుగా విమర్శించారు.విద్య, వైద్య రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోందని ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా పాలన సాగిస్తోందని అన్నారు. ఎంపీ ఈటల, కేంద్రమంత్రి బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ నాయకులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని బీసీ బిడ్డలుగా ఈటల, బండి సంజయ్‌లను ఎవరూ అంగీకరించే పరిస్థితి లేదని విమర్శించారు. బీసీ బిల్లు విషయంలో బీజేపీ వైఖరిని బీసీ సమాజం క్షమించదని అన్నారు. తప్పులు ఎత్తి చూపాలని, సద్విమర్శలు చేయాలని, కానీ స్వార్థంతో నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని టీపీసీసీ మహేష్ కుమార్ హెచ్చరించారు.

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

నర్సులను సత్కరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు నర్సుల అందిస్తున్న సేవలను కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత చేకూర్చేలా నర్సులు వృత్తికి గౌరవం తెస్తున్నారన్నారు. నర్సులు వైద్య రంగంలో ఎంతో ముఖ్యమైన సేవలు అందిస్తున్నారన్నారు పవన్ కళ్యాణ్.. వారి సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. నర్సుల చేతి స్పర్శ రోగులకు మానసిక ధైర్యాన్ని ఇస్తుందని ఓదార్పున ఇస్తుందని ఆయన అన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. 'మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం' అంటూ కరోనా సమయంలో నర్సులు చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.సింగపూర్‌లో తన కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు అక్కడి నర్సులు చేసిన సేవలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. 'ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలిసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను' అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులను కలవడం సంతోషంగా ఉందని వారి సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# రాష్ట్ర అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ టీజీఐఐసీని ప్రైవేటు లిమిటెడ్ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసింది. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోంది. భారీ మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీజీఐఐసీ ద్వారా తలుపులు తెరిచారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారు.

### స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టం వస్తే బాధ్యత ఎవరిది..

తెలంగాణ భూములను ప్రభుత్వం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది.? స్టాక్ ఎక్స్ఛేంజ్ లో నష్టం జరిగితే ఆ జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటి.? రాష్ట్ర ప్రజల భవిష్యత్తుపై సీఎం రేవంత్ రెడ్డికి కనీస ఆలోచన చేయకపోవడం దారుణం. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారు. తెచ్చిన అప్పులతో ఏ ఒక్క స్కీమ్ కూడా పూర్తిగా అమలు చేయలేకపోయారు. అలాగని ఆ నిధులకు అభివృద్ధికి కూడా వెచ్చించలేదు. తులం బంగారం ఇవ్వలేదు, మహాలక్ష్మీ పథకం సైతం అమలు చేయలేదు.

### తెలంగాణ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

గతంలో చేసిన అప్పులకు కేవలం 80 వేల కోట్లు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి చెల్లించింది. అయితే అప్పుగా తెచ్చిన 1.8 లక్షల కోట్లలో మిగిలిన లక్ష కోట్లు ఎక్కడికి వెళ్లాయి ?. ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నాం.

లక్ష కోట్లను సీఎం రేవంత్ రెడ్డి పెద్ద కాంట్రాక్టర్లకు చెల్లించారు. ఇది కచ్చితంగా 20 శాతం కమీషన్ సర్కార్. కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేసి నేరుగా 20 శాతం కమీషన్ తీసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. దాంతో దాదాపు 20 వేల కోట్లు రేవంత్ రెడ్డి సొంత ఖజానాకు వెళ్లింది. నేను చెప్పిన మాటలు తప్పయితే తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన అప్పులు, వాటిని వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి.

### బిల్లులు వారికి మాత్రమే వెళ్తున్నాయి..

ఒక రాష్ట్ర మంత్రి సొంత కంపెనీకి, మెఘా కంపెనీకి మాత్రే సీఎం రేవంత్ రెడ్డి బిల్లులు చెల్లిస్తున్నారు కానీ చేసిన అభివృద్ధి పనులకు కాదు.

లక్ష కోట్ల అప్పులు తెచ్చినా రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క మంచి పని చేయలేదు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాటలు మాట్లాడుతున్నారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను తాకట్టు పెట్టి రూ 10 వేల కోట్లు అప్పు తెచ్చారు. చెట్లను, ప్రకృతిని నాశనం చేయాలని చూడగా యూనివర్సిటీ విద్యార్థులు, పర్యావరణవేత్తలు, నేతలు ఆందోళన చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని' ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు.

# వీరేనా ఆ నలుగురు.?

అసలు జిల్లాల పర్యటన చేపట్టకపోవడంపై కూడా చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. దీంతో పాటు వైసీపీ నుంచి వస్తున్న విమర్శలకు సరైన సమాధానం కూడా మంత్రులు చెప్పలేకపోతున్నారన్న భావన చంద్రబాబులో బలంగా నాటుకుపోయింది. దీంతో మంత్రి వర్గ విస్తరణంలో ముగ్గురు నుంచి నలుగురిని తప్పించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది.

### నాగబాబుతో పాటు..

వచ్చే నెలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని చంద్రబాబు భావిస్తున్నట్లు పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. జనసేన ఎమ్మెల్సీ నాగబాబును మంత్రివర్గంలో తీసుకునే కార్యక్రమం ఒకటుంది. ఈ కార్యక్రమంలోనే ముగ్గరి నుంచి నలుగురు మంత్రులను తప్పించి వారి స్థానంలో సీనియర్ నేతలను మంత్రులుగా చేయాలని భావిస్తున్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో తమకు అవకాశం గ్యారంటీ అని సీనియర్ నేతలు గట్టిగా నమ్ముతున్నారట.ఇక మరో రెండేళ్ల తర్వాత మళ్లీ విస్తరణ చేపట్టి ఎన్నికల టీం ను కూడా చంద్రబాబు సిద్ధం చేసుకుంటారని, అందుకోసం యువనేతల పదవులకు ఎసరు వచ్చినట్లేనన్న ప్రచారం పార్టీలో ఊపందుకుంది. అందుకే జూన్ నెల వస్తుందంటే మంత్రుల గుండెల్లో దడ మొదలయిందట.

# రైతులు చస్తున్నా అందాల పోటీలలో మునిగి తేలుతున్నారు

ఓ పక్క మండుటెండలు అన్నదాతలను విలవిలలాడేలా చేస్తున్నాయి. మళ్లీ అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంది. అంతేకాదు కొంతమంది అన్నదాతలు పండించిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కు వెళ్లి వడ దెబ్బతో మృతి చెందుతున్న ఘటనలు కూడా బాధను కలిగిస్తున్నాయి. తాజాగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓ రైతు ధాన్యపు కుప్ప పైనే వడదెబ్బతో మృతి చెందాడు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన గుగులోతు కిషన్ అనే రైతు ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయాడు. ఇక ఈ ఘటన పైన బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆయన పేర్కొన్నారు. వడదెబ్బలు, అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం అందాల పోటీలలో మునిగి తేలుతున్నాడని కేటీఆర్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకర పరిస్థితి అని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి చేసిన హత్య అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించిన ఆయన ప్రజలలో కూడా ఈ సందేహం పెరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వడదెబ్బతో కాదు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుగులోతు కిషన్ కుటుంబం తమ కుటుంబ పెద్దను కోల్పోయిందని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి సోయి ఉంటే కొనుగోలు కేంద్రాలలో పేరుకుపోయిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలంటూ కేటీఆర్ సవాల్ విసిరారు. ఆ పని చేయకపోతే రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం బలికాక తప్పదు అంటూ మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

# కాల్పుల విరమణకు, వాణిజ్యానికి సంబంధం లేదు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వాణిజ్యాన్ని ఉపయోగించి భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని నివారించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. కాల్పుల విరమణకు, వాణిజ్యానికి సంబంధం లేదని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలో అమెరికా ప్రతినిధులతో భారత ప్రతినిధులు ఫోన్లో మాట్లాడారని ఆ సమయంలో వాణిజ్యం గురించి ఎలాంటి ప్రస్తావన రాలేదని తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్తో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో విడతల వారీగా చర్చలు జరిపారు. మే 9న ప్రధాని మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్తో మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ ప్రకటన తర్వాత ప్రధాని మోదీతో జేడీ వాన్స్ ఫోన్లో మాట్లాడారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో మే 8,10వ తేదీల్లో భారత విదేశాంగ మంత్రి జై శంకర్ మాట్లాడారు. అదేవిధంగా మే 10న అజిత్ డోభాల్‌తోనూ మాట్లాడారు. అయితే ఈ చర్చల్లో ఎక్కడ కూడా ఇరుదేశాల మధ్య వాణిజ్య అంశం ప్రస్తావనకు రాలేదు. కాల్పుల విరమణకు, వాణిజ్యానికి సంబంధం లేదు' అని అధికార వర్గాలు చెప్పాయి. అంతకుముందు కూడా కాల్పుల విరమణపై ట్రంప్ తొలుత ప్రకటన చేశారు. అప్పుడు కూడా భారత్ ఏ మాత్రం ట్రంప్ పాత్రను ప్రస్తావించలేదు. భారత్– పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు మా యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించిందని ట్రంప్ అన్నారు. అనేక అణ్వాయుధాలను కలిగి ఉన్న రెండు దేశాల మధ్య ప్రమాదకర పోరాటం జరుగుతున్న సమయంలో అమెరికా యంత్రాంగం జోక్యం చేసుకుని యుద్ధాన్ని నివారించిందని ట్రంప్ వివరించారు. ఉద్రిక్తతలకు ముగింపు పలికితేనే వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకుంటామని, లేకపోతే ఎటువంటి వాణిజ్యం చేయబోమని స్పష్టం చేసినట్లు ట్రంప్ అన్నారు. దీంతో ఆ దేశాలు సానుకూలంగా స్పందించాయంటూ ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. దీన్ని భారత్ తాజాగా ఖండించింది.

## బీరప్ప స్వామి కామరాతి దేవిల కళ్యాణోత్సవంలో పాల్గొన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి పూజలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి ల కళ్యాణ మహోత్సవంలో సోమవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ%ౄ%శ్రీ బీరప్ప ఆలయంలో బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం శుభదాయకమని రామతీర్థం గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. అనంతరం కురుమ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో, ఏడుపాయల మాజీ చైర్మన్ లు బాలగౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్,బద్రి మల్లేశం, నాయకులు బాబా గౌడ్, సాయిరెడ్డి, దుర్గయ్య, అనిల్ రెడ్డి,కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప రామకృష్ణ కు అధ్యక్ష పగ్గాలు ఆలయ రక్షణ పోరాటానికి శ్రీకారం

### - ఈనెల14 న వేములవాడ బంద్ కు సమితి పిలుపు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా ప్రతాప రామకృష్ణను, ప్రధాన కార్యదర్శిగా రామతీర్థపు రాజును సోమవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమితి కార్యచరణను రూపొందించి,గోడప్రతిని ఆవిష్కరించారు. ఆలయ పరిరక్షణ దృష్ట్యా మే 14 బుధవారం రోజున వేములవాడ పట్టణ బంద్‌కు రాజన్నాలయ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది.

# విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలు

**దుంబ్రిగుడ :** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా ఉండాలంటే క్రీడల్లో పాల్గొవాలని ఆమె చెప్పారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని ఆశ్రయించి విజ్ఞానం పెంచుకోవాలని ఆమె చెప్పారు. ఈ ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల కోర్టు న్యాయమూర్తిగా

# టీ. ప్రవళిక

### - శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదుల సంఘం



**పిడుగురాళ్ల :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా టీ. ప్రవళిక బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట కోర్టు నుంచి బదిలీ అయ్యి పిడుగురాళ్ల కోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి టి. ప్రవల్లిక ను పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్. కమదన. కుమారస్వామి, సెక్రటరీ. కోపూరి. వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు దార. చెన్నయ్య, మెరుగుమల్ల. శ్రీనివాసరావు, కె. వి. స్. కోటేశ్వరరావు, వై. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను వీలైనంత

# త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్ :** ప్రజల రక్షణ, భద్రతకై 24 గంటలు బాధ్యతాయుతంగా పని చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ.సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు బాధితులకు లబ్ది చేకూరుతుంది.సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.దాదాపు 30 సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేసిన ఫిర్యాదు దారులు.సమస్యలను విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు. సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య అధికారిని జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు కలిసి సమస్యలను తెలియజేశారు. దాదాపు 30 మంది ఫిర్యాదు దారులు ఫిర్యాదులను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యా భర్తల సమస్యలు, పలు కేసుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమాజంలో 24 గంటలు ప్రజల రక్షణ భద్రతకై పనిచేసే ఏకైక వ్యవస్థ జిల్లా పోలీసు వ్యవస్థ అని తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలను జరుగుతున్న సమాచారం ఏదైనా మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా 8712659973 అనే నెంబర్ కి సమాచారాన్ని అందించవచ్చని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదు దారులలో పోలీసు వ్యవస్థ పరిధి దాటి ఉన్న ఆస్తి తగాదాలు, భూమి తగాదాలు పంచాయితీలు ఉన్నవాటికి చట్ట ప్రకారం ఉన్న నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో పరిష్కరించబడే ఏ ఫిర్యాదు నైనా వెంటనే స్వీకరించి పరిష్కరించి ప్రజలకు సరైన సమయంలో న్యాయాన్ని అందించి లబ్ధి చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల తహసిల్దార్

# కార్యాలయం ఎదుట రైతులు నిరసన

**కొలిమిగుండ్ల,:** కొలిమిగుండ్ల మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు నిరసన చేపట్టారు. రాంకో సిమెంట్ పరిశ్రమ పొల్యూషన్ వల్ల రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన చెందారు. నష్టపోయిన రైతులను గుర్తించి పరిశ్రమ నుండి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ వారు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డికి రైతు సంఘం నాయకులు రైతులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

# మృతుని కుటుంబానికి చల్మెడ పరామర్శ- ప్రగాఢ సంతాపం



వేములవాడ,(ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధికి చెందిన గొట్టెం మయాంక్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట బీఆర్ఎస్ పపార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్,మాజీ కౌన్సిలర్లు మారం కుమార్,నరాల శేఖర్, సీనియర్ నాయకులు నరాల దేవేందర్,మల్లేశం తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలి

**సిద్దిపేట** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు:సోమవారం సమీకృత కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపల్స్, ఆయా శాఖల వెల్ఫేర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఆయా కళాశాలల వారిగా సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గూర్చి ప్రిన్సిపల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టి చదివించాలని తెలిపారు. చేర్యాల, దుబ్బాక, మిర్దొడ్డి, కోహెడ మండలాల్లో గవర్నమెంట్ కాలేజ్ లో విద్యార్థులు ఎక్కువ జాయిన్ అవుతారనీ ఎక్కువ అడ్మిషన్ వచ్చే గ్రామాలను గుర్తించి బస్సు సౌకర్యం కోసం ఆర్టిసి రీజనల్ మేనేజర్లు మెదక్, కరీంనగర్, జనగాం లకు లెటర్ పెట్టీ బస్సు సౌకర్యం అందిస్తే ఎక్కువ విద్యార్థులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టీచర్స్, స్టూడెంట్స్ రెగ్యులర్ గా హాజరు, ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రులతో మీటింగ్ పెట్టాలి. అధ్యాపకులకు ఒక టార్గెట్ ఫిక్స్ చెయ్యాలని 10 రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నందున ఎక్స్ట్రా ఎఫెక్ట్ పెడితేనే రిజల్ట్ వస్తుంది. వచ్చే సంవత్సరం నుండి అన్ని కళాశాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ ఇంప్లిమెంట్ చేయబడుతుంది. గవర్నమెంట్ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయి అన్ని హాస్టల్ లలో విద్యార్థులు ఎక్కువ శాతం చేరే విదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పనిసరి అద్దె భవనాలలో అగ్ని మాపక యంత్రాలు ఉండి ప్రతి సంవత్సరం చెక్ చెయ్యాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలిపారు. జగదేవ్ పూర్, మద్దూరు, దుల్మిట్ట మండలం లో ప్రీ మెట్రిక్ బాలుర వసతి గృహాలు నూతనంగా ఎస్సీ హాస్టల్ ప్రారంభించనున్నారని హాస్టల్ లో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవో కి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవీందర్ రెడ్డి, డిఇఓ శ్రీనివాసరెడ్డి, డిబిసీడీవో నాగరాజమ్మ, డిఎండబ్ల్యుఓ ఎస్ కే అహ్మద్, డిఎస్సిడిఓ కవిత, ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

# తానాకాన్ 2025 - బ్రోచర్ ఆవిష్కరణ

**కరీంనగర్** తానా కాన్ - 2025 తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ 2025వ సంవత్సరానికి గాను కరీంనగర్ లోనీ స్థానిక ప్రతిమ హోటల్ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి జరుగుతున్న సన్నాహకాలలో భాగంగా ఈరోజు తానాకాన్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్ మాట్లాడుతూ మే నెల 24 25 తేదీలలో టి హెచ్ ఎ ఎన్ ఎ జ 2 కు సంబంధించిన ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల తానా లీడర్స్ సంయుక్తంగా తానాకాన్ 2025 ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి స్థానిక ప్రతిమ హోటల్ నందు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. ఇట్టి కాన్ఫరెన్స్ నందు మే 24వ తేదీ రోజున సి ఎం ఈ (కంటిన్యూవస్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే మే 25 వ తేదీ రోజున మధ్య చిన్న తరహా హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని ఇందులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ( సి ఈ ఏ), హాస్పిటల్ పర్మిషన్స్ (న్యూ అండ్ రెన్యువల్) ., పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, ట్రేడ్ లైసెన్స్, ఎస్. టి. పి., తదితర హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నాలుగు సీఎం ఈ క్రెడిట్ పాయింట్స్ ప్రతి డాక్టర్ కి అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చాట్ల శ్రీధర్ సివిఎం హాస్పిటల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజకుమార్ ఆర్ కే హాస్పిటల్ 25 26వ తేదీలకు కార్యక్రమ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కటారి సాగర హాస్పిటల్, వైస్ చైర్మన్ డాక్టర్ మహేందర్ బాబు, డాక్టర్ సునీల్ బాబు, డాక్టర్ మంజుల, డాక్టర్ శేషశైలజ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమము నందు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ చాట్ల శ్రీధర్, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ జగన్మోహన్రావు, డాక్టర్ నరేష్, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ రవికాంత్, డాక్టర్ మహేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 15న కాళేశ్వరంకు ముఖ్యమంత్రి

**జయశంకర్ భూపాలపల్లి** దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అద్భుతమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రాంరంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు లింగాకరంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# గంగజాతరుకు సర్వం సిద్ధం

### - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి :** గంగజాతర కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జరిగే గంగజాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసినట్లు తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. నాలుగు వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. టిటిడి, మున్సిపల్ కార్పోరేషన్, రెవెన్యూ, తుడా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నారని ఆయన చెప్పారు.

ఆదివారం అమ్మవారిని నలభైవేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆయన తెలిపారు. తిరుపతివాసులందురూ జాతర రోజున అమ్మవారిని దర్శించి ఆమె ఆశీశ్శులు పొందాలని కోరారు. మంగళవారం ఉదయం విఐపి లకు ఉదయం 6 నుంచి 8 గంటలు వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల మధ్య దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా గతంలో సారె ఇవ్వడాన్ని సొంత ప్రచారం కోసం వాడుకున్నారని ఆయన విమర్శించారు. శనివారం జరిగిన సారె ఊరేగింపు సంప్రదాయబద్ధంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుధాకర్, బాబ్జి, ఆముదాల వెంకటేష్, టౌన్ బ్యాంక్ డైరక్టర్ అనీల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాఫ్ లను మరియు స్మార్ట్ ఫోన్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ బన్సల్ తో కలసి అందజేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి** తిరుపతి జిల్లాలోని తిరుపతి పార్లమెంట్ పరిధిలో గల విభిన్న ప్రతిభావంతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ల్యాప్ టాప్ లు మరియు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ నందు విభిన్న ప్రతిభావంతులకు సుమారుగా రూ. 13,92,000/- విలువ గల 24 ల్యాప్ టాఫ్ లు,(ఒక ల్యాప్ టాఫ్ విలువ 42,000), 24 టచ్ ఫోన్లను (ఒక టచ్ ఫోన్ విలువ రూ.16,000లు) జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు,విభిన్న ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఏ వై శ్రీనివాసులు, సి ఆర్ అండ్ ఎమ్. ఓ జి. కె. రాజశేఖర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు..

# స్వర్ణరథంపై మెరిసిన శ్రీ పద్మావతి అమ్మవారు



**తిరుపతి:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం స్వర్ణరథంపై అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. స్వర్ణరథంపై అమ్మవారిని దర్శిస్తే తలచిన పనులు నెరవేరడంతో పాటు, మరో జన్మ ఉండదని అర్చకులు తెలిపారు.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఊరేగింపుగా స్వర్ణరథం మంటపానికి తీసుకొచ్చారు. ఉదయం 9.45 గంటల నుండి స్వర్ణరథోత్సవం వేడుకగా జరిగింది. బంగారు రథాన్ని అధిరోహించిన అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు శుక్రవారపు తోటలో స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు.రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, డిప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రూ.27 కోట్లతో ఆస్పత్రి నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన మంత్రి



**పరిగి** సోమవారం నాడు పరిగి పట్టణంలో రూ.27 కోట్ల టీవీవీపీ నిధులతో అత్యాధునిక వసతి సౌకర్యాలతో 30 పడకల నుంచి స్థాయి పెంచుతూ 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు ఆస్పత్రి నిర్మాణ పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# పుష్కరాల్లో సామాన్యులకు సౌకర్యాలు అక్కర్లేదా

- సరస్వతీ పుష్కరాలను నీర్వీర్యం చేస్తున్న మంథని ఎమ్మెల్యే
- ఉద్యమం సమయంలో పుష్కరాలను ఘనంగా జరుపుకున్నం
- ఒక్క వివిపీలకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పిస్తే ఎట్లా
- పుష్కరాల పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**జయశంకర్ భూపాలపల్లి** పన్నెండ్లకోసారి వచ్చే సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానాలకు వచ్చే సామాన్యులకు కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గు చేటు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆసహనం వ్యక్తం చేశారు. ఈ నెల 15 నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్పూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరినదిలో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన పుష్కర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానుండగా ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇద్దరూ కలిసి సరస్వతీ పుష్కరాలను నిర్వీర్యం చేసిండ్లని ఆయన ఆరోపించారు. గోదావరినది ఒడ్డున సరస్వతీ అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కర పనులు ఎలా చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండగా ఆయన సతీమణి ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గా ఉందని, వీరిద్దరు సరస్వతీ పుష్కరాలను ఘనంగా నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఉన్నా ఆ విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సరస్వతీ పుష్కరాలు గతంలో రాజమండ్రిలోమాత్రమే జరిగేవని, తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ డిమాండ్ మేరకు గోదావరినదిలో పుష్కరాలు జరుపుకునే అవకావం వచ్చిందని, 2013లో సరస్వతీ పుష్కరాలను ఘనంగా జరుపుకున్నామని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుపుకునే సరస్వతీ పుష్కరాలపై మంథని ఎమ్మెల్యే పట్టింపులేమి దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. పుష్కరాల నిర్వహణపై ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గత ఏడాది సెప్టెంబర్లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించగా మంథని ఎమ్మెల్యే ఈ ఏడాది జనవరిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారని, పలుమార్లు రివ్యూ మీటింగ్లు నిర్వహించినా పనులు పూర్తికాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పుష్కరాలకు లక్షలాది మంది తరలివచ్చే సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. స్నానాలు చేసేందుకు వసతులు లేవని, టాయిలెట్లు, అపరకర్మ మండపం పూర్తి చేయలేదన్నారు. కేవలం వీఐపీలకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని, ఈ పుష్కరాలకు సామాన్యులకు అనుమతిస్తరా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. సాక్ష్యాత్తు సరస్వతీ అమ్మవారు ఆవిర్భవించిన చోటునే పుష్కరాలు ప్రారంభం అవుతాయని చెప్తున్నారని, అక్కడ మాత్రం వీఐపీలకు సకల సౌకర్యాలు కల్పించారని ఆయన ఎద్దేవా చేశారు. వీఐపీలకు అంగరంగ వైభవంగా గుడారాలు ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి వస్తుండ్లని హెలీప్యాడ్ను పూర్తి చేశారని, వసతులు కల్పించారని ఆయన వివరించారు. పుష్కర పనులను ఎలాంటి నైపుణ్యం లేనివాళ్లకు అప్పగించారని, అధికారులు క్వాలిటీ చేయడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మంథని ఎమ్మెల్యే ఆయన సతీమణి పుష్కరాలను పవిత్రంగా నిర్వహించాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనులు, ఏర్పాట్లను చూస్తే ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే ఉన్నాడని, ప్రజల ఆకాంక్ష, మనోభావాలను గౌరవించడం లేదన్నారు. పలుమార్లు రివ్యూ మీటింగ్లు కమిషన్ల కోసమే పెట్టారని, ఈ క్రమంలోనే నాణ్యత లేని పనులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. సరస్వతీ పుష్కరాల్లో జరుగిన పనులపై క్వాలిటీ పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర విచారణ జరిపించడంతో పాటు పనులకు సంబంధించిన నిధులు, పనులు, టెండర్ల జారీ ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుష్కరాల్లో సామాన్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో తాము బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# కరాచీ బ్యాకరీల వద్ద ఆందోళన

**హైదరాబాద్ :** భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్ లోని కరాచీ బేకరీ పేరు మార్చాలని కొన్నిరోజులుగా డిమాండ్ లు వినిపిస్తున్నాయి. కరాచీ అనేది పాకిస్థాన్ దేశంలో అతిపెద్ద నగరం. కరాచీ పాకిస్థాన్ బ్రాండ్ గా ముద్రపడింది. అయితే, రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కరాచీ బేకరీకి మంచి పేరుంది. నాణ్యమైన, రుచికరమైన కేకులు, కుకీలు, ఇతర చిరుతిళ్లకు ఇది ప్రసిద్ధి చెందింది. భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పేరు మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా.. భజరంగ్ దళ్ నాయకులు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ పట్టణంలో కరాచీ బేకరీపై దాడి చేశారు.పాకిస్థాన్ లోని కరాచీ పట్టణం పేరుతో మనదేశంలో బేకరీ ఉండకూడదని కొందరు భజరంగ్ దళ్ నాయకులు శంషాబాద్ పరిధిలోని కరాచీ బేకరీపై దాడి చేశారు. బేకరీ పేరు బోర్డు, ఫర్నిచర్ ను ధ్వంసం చేసి పాకిస్థాన్ పేరుతో వ్యాపారం చేస్తే దాడులు తప్పవని హెచ్చరించారు. పాకిస్థాన్ ముర్దాబాద్, భారత్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. పోలీసులు రంగప్రవేశంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం సర్దుమణిగింది. బేకరీ మేనేజర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కరాచీ బేకరీపై దాడి చేయడం హేయమైన చర్య అని మంత్రి సీతక్క అన్నారు. రాజకీయ లబ్ధికోసం విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని సూచించారు. దేశ విభజన సమయంలో హిందువులైన కరంచంద్ కుటుంబం హైదరాబాద్‌కు వచ్చి స్థిర పడటంతోపాటు కరాచీ బేకరీ స్థాపించారని తెలిపారు. ఈ దేశ బిడ్డలదే కరాచీ బేకరీ అని స్పష్టంచేశారు.అయితే, తెలుగు రాష్ట్రాల్లో కరాచీ బేకరీపై దాడి జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో పుల్వామా దాడి సమయంలోనూ కొందరు వ్యక్తులు హైదరాబాద్ లోని కరాచీ బేకరీ వద్ద ఆందోళన చేయడం, బోర్డు కవర్ చేసే ప్రయత్నాలు చేయడం వంటివి జరిగాయి. తాజాగా.. మరోసారి పహల్గాం దాడి నేపథ్యంలో కూడా ఈ ఆందోళనలు ప్రారంభమయ్యాయి. అయితే, కరాచీ బేకరీ యాజమాని వారసులు ఇటీవల మీడియాతో మాట్లాడారు.

# మిస్రీకి అండగా పార్టీలు..

**న్యూఢిల్లీ :** భారత్ పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులకు శనివారం కాల్పుల విరమణ ఒప్పందంతో తెరపడిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం ఆయనపై సోషల్ మీడియాలో కొందరు నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. ఆయన కుటుంబం, వ్యక్తిగత అంశాలను కూడా ప్రస్తావిస్తూ ట్రోల్స్ చేయడంతో ఆయన తన సోషల్ మీడియా ఖాతాలను లాక్ చేసుకున్నారు. అయితే, మిస్రీపై ట్రోల్స్ ను పార్టీలకు అతీతంగా నేతలు, మాజీ దౌత్యవేత్తలు ఖండించారు. నిజాయితీగా విధులు నిర్వర్తిస్తున్న పౌర సేవకులపై వ్యక్తిగతంగా ఇలాంటి ట్రోల్స్ చేయడం విచారకరమని ఐఏఎస్ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఐఆర్టీఎస్ అసోసియేషన్ కూడా తీవ్రంగా ఖండించింది.మిస్రీపై ట్రోలింగ్స్ ను ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా ట్రోలర్లకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. "నిజాయితీ, కష్టపడే తత్వం కలిగిన అధికారి విక్రమ్ మిస్రీ. ప్రభుత్వ ఉద్యోగులు కార్యనిర్వహక వర్గం ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తారు. వారు వెల్లడించే వివరాల్లో తమ సొంత నిర్ణయాల కంటే, ప్రభుత్వ విధానాలను ప్రతిబింబిస్తాయి. కాబట్టి వారిని విమర్శించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదు" అని ఓవైసీ అన్నారు.విక్రమ్ మిస్రీపై ట్రోల్స్ గురించి కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మీడియాతో మాట్లాడారు. "భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఘర్షణ జరుగుతున్న సమయంలో మిస్రీ అద్భుతమైన పనితీరు కనబర్చారు. అలాంటి అధికారిని ఎందుకు ట్రోల్ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. మిస్రీపై విమర్శలు చేస్తున్న వారు ఆయన కంటే భిన్నంగా, మెరుగ్గా చేయగలరా..?" అని శశిథరూర్ ప్రశ్నించారు.కాంగ్రెస్ నేత సల్మాన్ అనీస్ సోజ్ స్పందిస్తూ.. కశ్మీర్ కు చెందిన విక్రమ్ మిస్రీ దేశ గౌరవాన్ని నిలబెట్టేలా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఆయన దేశానికి చేసిన సేవలకు మనం ఇచ్చే గౌరవం విమర్శలా..? చేసిన దానికి కృతజ్ఞత చెప్పే సంస్కృతి లేకపోతే నోరు మూసుకుని కూర్చోవడం మంచింది అంటూ ట్రోలర్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాక.. మాజీ విదేశాంగశాఖ మంత్రి, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్ కూడా మిస్రీపై ట్రోల్స్ ను తీవ్రంగా ఖండించారు. ఇలా పార్టీలకు అతీతంగా నేతలు, అధికార వర్గాలు విక్రమ్ మిస్రీపై ట్రోల్స్ చేస్తున్న వారికి తమదైన శైలిలో స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు.

# టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చేందుకు రహస్య జీవో

**హైదరాబాద్** తెలంగాణ భూములను రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టిందని, నష్టం వస్తే భూముల భవితవ్యం ఏమిటని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ భూములను స్టాక్ మార్కెట్లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. టీజీఐఐసీ పరిధిలో లక్షా 75 వేల ఎకరాలను తాకట్టు పెట్టే కుట్రపూరిత స్కెచ్ వేశారని రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. తన దగ్గర నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని కవిత స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఉదయం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. టీజీఐఐసీని ప్రైవేటు లిమిటెడ్ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసింది. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోంది. భారీ మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీజీఐఐసీ ద్వారా తలుపులు తెరిచారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారు.తెలంగాణ భూములను ప్రభుత్వం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది ? స్టాక్ ఎక్సేంజ్ లో నష్టం జరిగితే ఆ జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటి ? రాష్ట్ర ప్రజల భవిష్యత్తుపై సీఎం రేవంత్ రెడ్డికి కనీస ఆలోచన చేయకపోవడం దారుణం. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారు. తెచ్చిన అప్పులతో ఏ ఒక్క స్కీమ్ కూడా పూర్తిగా అమలు చేయలేకపోయారు. అలాగని ఆ నిధులకు అభివృద్ధికి కూడా వెచ్చించలేదు. తులం బంగారం ఇవ్వలేదు, మహాలక్ష్మీ పథకం సైతం అమలు చేయలేదు. గతంలో చేసిన అప్పులకు కేవలం 80 వేల కోట్లు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి చెల్లించింది. అయితే అప్పుగా తెచ్చిన 1.8 లక్షల కోట్లలో మిగిలిన లక్ష కోట్లు ఎక్కడికి వెళ్లాయి ?. ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నాం. లక్ష కోట్లను సీఎం రేవంత్ రెడ్డి పెద్ద కాంట్రాక్టర్లకు చెల్లించారు. ఇది కచ్చితంగా 20 శాతం కమిషన్ సర్కార్. కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేసి నేరుగా 20 శాతం కమిషన్ తీసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. దాంతో దాదాపు 20 వేల కోట్లు రేవంత్ రెడ్డి సొంత ఖజానాకు వెళ్లింది. నేను చెప్పిన మాటలు తప్పయితే తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన అప్పులు, వాటిని వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి.ఒక రాష్ట్ర మంత్రి సొంత కంపెనీకి, మెఘా కంపెనీకి మాత్రే సీఎం రేవంత్ రెడ్డి బిల్లులు చెల్లిస్తున్నారు కానీ చేసిన అభివృద్ధి పనులకు కాదు. లక్ష కోట్ల అప్పులు తెచ్చినా రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క మంచి పని చేయలేదు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాటలు మాట్లాడుతున్నారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను తాకట్టు పెట్టి రూ 10 వేల కోట్లు అప్పు తెచ్చారు. చెట్లను, ప్రకృతిని నాశనం చేయాలని చూడగా.. యూనివర్సిటీ విద్యార్థులు, పర్యావరణవేత్తలు, నేతలు ఆందోళన చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని' ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు.

## టిటిడి కళ్యాణ మండపం పనులు

# త్వరగా ప్రారంభించండి

**- తెలుగు గంగ అధికారుల అభ్యంతరం తొలగిపోయింది**

**- టిటిడి ఈఓ శ్యామల రావు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

సత్యవేడు లో టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించాలని టీటీడీ ఈవో శ్యామల రావును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.సోమవారం ఉదయం తిరుపతిలోని టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని టిటిడి ఈఓ శ్యామలరావు, టిటిడి చీఫ్ ఇంజనీర్, ఎస్టేట్ ఆఫీసర్ లను కు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి అభ్యంతరం తెలిపిన తెలుగు గంగ అధికారులు సైతం తమ అభ్యంతరాన్ని ఉపసంహరించు కుంటూ అధికారికంగా లేఖ ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.కళ్యాణ మంటపానికి అవసరమైన స్థలం కేటాయించడంతో పాటు టిటిడి ఉన్నతాధికారుల సమక్షంలో ఇప్పటికే భూమిని రెవిన్యూ, తెలుగు గంగ అధికారులతో జాయింట్ సర్వే చేసి పెగ్ మార్క్ కూడా ఇచ్చామన్నారు.టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తే తన ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిమూలం టిటిడి ఈఓ కు విన్నవించారు.తన విజ్ఞప్తికి టిటిడి ఈఓ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ సమస్యలు పరిష్కరించాలి

**రాయచోటి :** పాఠశాలల పున: వ్యవస్థీకరణ, బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అన్నమయ్య జిల్లా డిఇఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ మాట్లాడుతూగుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో ప్రతీవారం విద్యాశాఖ అధికారులు సమావేశమై చర్చిస్తున్నప్పటికీ ఉపా ధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తున్న ప్రధాన సమస్యలపై విద్యాశాఖాధికారులు స్పందించకుండా, ఏకపక్షంగా చేపడుతున్న చర్యల వల్ల విద్యారంగం నష్టపోతుందని తెలిపారు.గత ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీనం, జిఓ 117 పేరుతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలు చేపట్టిందని, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించి పనిభారం పెంచిందని,ఫలితంగా 10 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి తరలి పోయారని జిఓ 117 రద్దు చేస్తామని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ప్రభుత్వం, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వ బాటలోనే ప్రయాణించడం విచారకరమన్నారు. ప్రతి పంచాయతీ కి ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మోడల్ ప్రైమరీ పాఠశాల లో ఉపాధ్యాయులను కేటాయించిన విధంగా బేసిక్ ప్రైమరీ పాఠశాల లో కూడా తరగతి కి ఒక ఉపాధ్యాయుడిని నియమిఃచాలని,శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాల ను లేకుండా చూడాలని డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ మాట్లాడుతూ క్రొత్తగా 779 హైస్కూల్లు అప్గ్రేడ్ చేయడం, 9652 మోడల్ ప్రైమరీ స్కూల్లు ఏర్పాటు చేయడం హర్షణీయమే అయినా హైస్కూల్సులో 54మంది విద్యార్థులు ఉంటేనే 2వ సెక్షన్ కేటాయిస్తామనే వైఖరి తీసుకోవడం వల్ల ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ముఖ్యంగా గణితం, ఇంగ్లీషు సర్ ప్లస్ అవుతున్నాయన్నారు. ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని,ఉన్నత పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు ఉంటే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ మొండి వైఖరికి మార్చుకోవాలని ,అలాగే ప్రాథమిక పాఠశాల లనుంచి ఉన్నత పాఠశాలలవరకు సమాంతర మీడియా ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

పాఠశాలల పునఃవ్యవస్థీకరణకు సంబంధించి:అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలి.ఉర్దూ, మైనర్ మీడియం బోధించే ఉపాధ్యాయులను తెలుగు మీడియం ఎస్.జి.టి./ఎస్. ఏలతో కలిపి లెక్కించి పోస్టులు కేటాయించడం సరికాదు. ఆ పోస్టులు అదనంగా ఇవ్వాలి.అన్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలి.హైస్కూల్స్లో విద్యార్థుల సంఖ్య 300 దాటిన చోట రెండవ పి.డి. పోస్టు కేటాయించాలి. బదిలీలకు సంబంధించిన సమస్యలు:స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) టీచర్లకు బదిలీల్లో కొత్తగా మంజూరు చేసిన పోస్టులు ఖాళీలుగా చూపాలి.ప్లస్ టూ హైస్కూల్స్ లో ఖాళీగా యున్న పి.జి.టి. పోస్టులు అర్హులైన స్కూల్ అసిస్టెంట్ లతో ముందుగా భర్తీ చేసిన తర్వాతనే స్కూల్ అసిస్టెంట్ బదిలీలు చేపట్టాలి2021 తర్వాత వరుసగా రెండు సార్లు రేషనలైజేషన్కు గురి అయిన ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు ఇవ్వాలిప్రిఫరెన్షియల్ కేటగిరీ ఉపాధ్యాయులను 50% భర్తీ చేయాలనే నిబంధన కేటగిరీ 1,2 పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలి610లో వచ్చిన ఉపాధ్యాయుల సీనియారిటీకి రక్షణ కల్పించాలి.మున్సిపల్ పాఠశాలల్లో అప్గ్రేడేషన్ ప్రక్రియ సత్వరమే చేపట్టి ప్రమోషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ మరియు డిఇఓ కార్యాలయ పర్యవేక్షకులు రవి కుమార్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు యస్ శివారెడ్డి, జిల్లా కోశాధికారి బి. చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆదినారాయణ, దావుద్దీన్, రమణ మూర్తి, వెంకట సుబ్బయ్య, పురం వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిలర్ డి. చెంగల రాజు, ప్రచురణ విభాగం కన్వీనర్ విజయ్ కుమార్, సిపియస్ కన్వీనర్ అంజాద్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సబ్ కమిటీ కన్వీనర్ సాదిఖ్ ఖాన్ వివిద మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నా యకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి (46) ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా** ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ ? 21, ఇతర శాఖలకు ? 25, మొత్తం 46 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార మార్గం చూపిస్తున్నా

**తిరువూరు** తిరువూరులో తిరువూరు డివిజన్ స్థాయి "ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. పబ్లిక్ గ్రీవెన్స్ లో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని),, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశా, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవ దత్తు, జిల్లా అధికారులు పాల్గోన్నారు. ఎంపి మాట్లాడుతూ ప్రజల దగ్గర నుండి నేరుగా అర్జీలను స్వీకరిస్తూ సమస్యలను క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలిస్తూ పరిష్కార మార్గం చూపుతున్ననని అన్నారు.

# ఆస్తి పన్ను తగ్గించాలి

**- సీపీఐ ధర్నా**

**కడప** ప్రజలకు నడ్డివిరిచే విధంగా ఆస్తి పనులను పెంచే విధానాన్ని రద్దు చేయాలని కడపలో సీపీఐ మునిసి పల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెంచిన ఆస్తి పనులను కౌన్సిల్లో చర్చించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని వెంటనే వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రజల నడ్డివిరిచే విధంగా ఆస్తి పనులతో భారం ప్రజలపై పడుతుందన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

**కాకినాడ** కూటమి ప్రభుత్వంలోమహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ ఎంపీ,వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చా ర్జి వంగా గీత పేర్కొన్నారు..కాకినాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలు,చిన్నారులపై అత్యాచారాలు, దాడులు జరు గుతున్నా ఎటువంటి రక్షణా లేదని అన్నారు. మాజీ మహిళా మంత్రి అనే గౌరవం కూడా లేకుండా విడదల రజనీపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడి, చేయి చేసుకోవడం దారుణమని, మహిళల ఆత్మగౌరవం కాపాడతామని చెప్పే కూటమి నాయకులు ఏమైపోయారని మండిపడ్డారు....

# కించపరచినందుకు మహిళ ఆత్మహత్య

**నందిగామ** గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించే భాగంలో ఓ మహిళను కించపరుస్తూ పదిమందిలో అమర్యాదగా మాట్లాడటం తో మనస్థాపానికి గురైన చందర్లపాడు మండలం(విభరింతలపాడు)సంగళ్లపాలె నికి చెందిన అబ్బూరి మాధురి పురుగుమందు సేవించే ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది... తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని ఇద్దరు పిల్లల బాధ్యత ఎమ్మెల్యే సౌమ్య అక్క తీసుకోవాలని కోరుతూ తనకు జరిగిన పరాభవం గురించి వీడియో రికార్డు ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ తన యొక్క బాధను వ్యక్తపరుస్తూ ఆమె సూసైడ్ వీడియోను విడుదల చేసింది. గ్రామంలో పనికి ఆహార పథకం నిర్వహించే వ్యక్తి పేరును ఆమె వివరించింది. తను బలన్మర్మానికి పాల్పడటానికి కారణం అతనేనని వీడియో ద్వారా తెలిపింది...

# పెద్ద మనసు చాటుకున్న పూర్వ విద్యార్థి..

**- చదువుకున్న పాఠశాలకు కూలింగ్ వాటర్ ట్యాంక్ విరాళం**

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో ఉన్న శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాలకు పూర్వ విద్యార్థి వంగల సుదర్శన్ రెడ్డి సోమవారం రూ .25 వేల విలువ చేసే కూలింగ్ వాటర్ ట్యాంక్ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. 2005 బ్యాచ్ కు చెందిన సుదర్శన్ రెడ్డి తన ఉన్నతికి కారణమైన తాను చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పాఠశాలకు అందజేసిన కూలింగ్ వాటర్ ట్యాంక్ ను కమిటీ బృందం సమక్షంలో సోమవారం ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె .సావిత్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థి సుదర్శన్ రెడ్డిని కమిటీ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాల అధ్యక్షులు రవికాంత్ చౌదరి, కార్యదర్శి గుండా శివకుమార్, కమిటీ సభ్యులు గంగాధర్, విప్రనారాయణ ఆచారి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాలర్స్ దివాకర్ రెడ్డి అభిమానుల సంబరాలు

**తిరుపతి** పార్టీ కోసం కష్టపడే వారిని ఆదుకోవడంలో టిడిపి ఎప్పుడు ముందంజలో ఉంటుందని మరొకసారి రుజువైందని ఐ టి డి పి తిరుచానూరు అధ్యక్షులు, పదో వార్డ్ మెంబర్ రమేష్ పేర్కొన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ప్రకటించిన విషయం విధితమే ఈ క్రమంలో తుడా చైర్మన్ గా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి పదవి చేపట్టిన నేపథ్యంలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున విశేష కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఐటీడీపీ తిరుచానూరు అధ్యక్షుడు, దామినేడు పదో వార్డ్ మెంబర్ రమేష్ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద 1116 కొబ్బరికాయలను కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు.

అలాగే రుయా ఆసుపత్రి వద్ద, దామినేడు ఇందిరమ్మ గృహ సముదాయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే తమ నాయకుడు డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా చైర్మన్ గా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సుమారు 600 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కొండయ్య, డాలర్ గ్రూప్స్ సూపర్వైజర్ సోము,శేషు, వేణు,రాజు,గిరీష్,మెగనాథ్,విజయ్, ఆర్జె యూత్ తదితరులు పాల్గొన్నారు.

## మాల కొండయ్యకు

# ఘనంగా నివాళులర్పించిన దారపనేని

**కనిగిరి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయితీ పోతవరం గ్రామ టిడిపి నాయకులు, ఒంగోలు వెంగమాంబ ఆటో ఫైనాన్స్ అధినేత చెనికల మాలకొండయ్య (చిన్నోడు) ఆకస్మిక మృతి పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాలకొండయ్య మృతి తీరని లోటు అని మాలకొండయ్యకు దారపనేని ఘనంగా నివాళులు అర్పించారు. మాల కొండయ్య సతీమణి, కుమారుడు మనోహర్ కు దారపనేని మనోధైర్యం కల్పించారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోరు బోయిన గంగరాజు యాదవ్, గిడ్డయ్య యాదవ్, మోపాడు నీటి సంఘం చైర్మన్ నరసింహారావు యాదవ్, మోహన్ రావు యాదవ్, కొండయ్య యాదవ్, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, కొండయ్య (కరణం) నాగేశ్వరరావు, శ్రీనివాసులు, మానం మల్లికార్జునరావు, తిరివీధి కేశవులు (కర్నూలు) ఖాజా, గోళ్ళ రమణయ్య (వైజాగ్) నూతలపాటి బాలయ్య, మానం నాగమల్లేశ్వరరావు, తోడేందుల వెంకటేశ్వర్లు చెనికల నాగయ్య, సుధాకర్ రెడ్డి, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డుల దరఖాస్తుకు ఈ డాక్యుమెంట్లు తప్పనిసరి

**- ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డుల దరఖాస్తుకు ఈ డాక్యుమెంట్లు తప్పనిసరి!**

ఏపీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించింది.కొత్త రైస్ కార్డ్ దరఖాస్తుకి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు అవసరం.సభ్యుడుని చేర్చడానికి వివాహ ధృవీకరణ పత్రం, వివాహ సమయంలో తీసిన దంపతుల ఫోటో, బర్త్ సర్టిఫికేట్, చేర్చాల్సిన వ్యక్తి ఆధార్ కార్డు, ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ కావాలి.చిరునామా మార్పునకు సంబంధిత వ్యక్తి ఆధార్ కార్డు, ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ అవసరం.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను

# ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి** వనపర్తి జిల్లా కలెక్టర్ రేట్ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజావాణి ఫిర్యాదలను స్వీకరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ. ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పంజాగుట్ట ప్రజా దర్బార్ ముఖ్యమంత్రి ఫిర్యాదులను మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు. జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.( నేడు సోమవారం) ప్రజావాణి ఫిర్యాదులు మొత్తం 66 వచ్చాయి చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు( రెవిన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ అదునపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. జిల్లా డి ఆర్ డి అధికారియాలు ఉమాదేవి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వివిధ శాఖల అధికారులు ఫిర్యాదు దారులు తదితరులు ఉన్నరు.

# నిర్లక్ష్యపు శిశువులకు అండగా ఊయల

**కరీంనగర్** కరీంనగర్ ఎంసీహెచ్ లో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంభం అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, చెత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్,లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం ఎంసీహెచ్, లో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించినప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునే వారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన వదిలేయడం వల్ల మరణించే అవకాశం ఉందని, ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశువులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివరించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై నిఘా,"53 లక్షల మాల్ సీజ్: షానవాజ్





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ముఠాలపై నిరంతరం నిఘా పెడుతున్న ఆబ్కారీ శాఖ అధికారులు. హైద్రాబాద్ జంటనగరాల్లో ఎదో ఒక చోట గంజాయితో పాటు వివిధ రకాల మాదక ద్రవ్యాలు అంగట్లో సులభంగా దొరుకుతూ యువత జీవితాలను నాశనం చేస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ గంజాయి పై ఉక్కు పాదం మోపాల్సిందే అంటూ అధికారులకు సూచించారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆబ్కారీ శాఖ అధికారులు నిత్యం ఈ మహానగరంలో మాదకద్రవ్యాల ముఠాలు పోలీసులకు చిక్కుతూ లక్షల్లో విలువైన గంజాయి స్వాధీనం చేసుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు విశ్వసనీయ సమాచారంతో దాడులు చేస్తూ

ఊహకందని బహిరంగ మార్కెట్లో కోట్లల్లో విలువైన గంజాయిని తరలిస్తున్న ముఠాలు నుంచి స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నిన్న సోమవారం నాంపల్లి ఆబ్కారీ శాఖ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాజ్ ఖాసీం ఏర్పాటు చేస్తున్నటువంటి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎయిర్ఫోర్స్మెంట్ టీములు ఎస్టిఎఫ్ టీములు డిటిఎఫ్ టీమ్లతోపాటు ఎక్సైజ్ శాఖ కూడా గంజాయి డ్రగ్స్ పై ప్రత్యేకంగా దాడులు నిర్వహిస్తున్నారని ఖురేషి వెల్లడించారు. అలాగేఉప్పల్లో భారీగా గంజాయి పట్టివేత దాని విలువ రూ.53 లక్షలు ముగ్గురి పై కేసు నమోదు చేసిన అధికారులు, ప్రస్తుతం అధికారుల కస్టడీలో ఇద్దరి మాత్రమే ఉన్నట్టు వారు సమావేశంలో వెల్లడించారు. మరో నిందుతుడుని త్వరలోఅరెస్టు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఎక్సైజ్ శాఖ తన దూకుడు చూపించింది మరింతగా పెంచింది. ఉప్పల్ మల్లాపూర్లోని హెచ్సీఎల్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ గోదాంలో 106 కిలోల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ బహిరంగ మార్కెట్లో ఈ గంజాయి విలువ రూ.53 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. బాధ్యతగలపౌరులు ఇచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామని, అలాగే గోప్యమైన సమాచారం ఆధారంగా డీటీఎఫ్, ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు కలిసి దాడి చేశారు. మల్లాపూర్ ఎస్సీఎల్ ఏరియాలో ఉన్నటువంటి పాడుబడిన గోదాం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు ఒడిశా రాష్ట్రం నుంచి కారులో గంజాయి తరలించారని వెల్లడించారు. వారి సమక్షంలో గోదాంలో తనిఖీ చేసిన అధికారులు 2 కిలోల చొప్పున 56 ప్యాకెట్లు, 1 కిలోల చొప్పున 6 ప్యాకెట్లు గంజాయి స్వాధీనం చేసుకున్న ఆబ్కారీ శాఖ అధికారులు. గంజాయిని పట్టుకున్న తీరుపై అదనపు ఎక్సైజ్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి. దశరథ్ మీడియా ముందు సమాచారాన్ని వెల్లడించారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాజ్ ఖాసీం ఏర్పాటు చేస్తున్నటువంటి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎయిర్ఫోర్స్మెంట్ టీములు ఎస్టిఎఫ్ టీములు డిటిఎఫ్ టీమ్లతోపాటు ఎక్సైజ్ శాఖ కూడా గంజాయి డ్రగ్స్ పై ప్రత్యేకంగా దాడులు నిర్వహిస్తున్నారని ఖురేషి వెల్లడించారు. 16 కేజీల గంజాయిని పట్టుకున్నటువంటి ఉప్పల్ ఎక్సైజ్ డిటిఎఫ్ టీమ్లను ఖురేషిశారు ప్రత్యేకంగా అభినందించారు ఉన్నత అధికారులు. ఈ విలేకరుల సమావేశంలో ఉప్పల్లో పట్టుకున్నటువంటి గంజాయిని నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ తో పాటు మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ఏఈఎస్ ముకుందరెడ్డి, ఉప్పల్ ఎస్హెచ్ఓ బి.ఓంకార్, డీటీఎఫ్ సీఐ భరత్ భూషన్, ఎస్సైలు నరేశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు తదితరులు ఈ దాడిలో పాల్గొన్నారు. ఈ కేసులో ఏ1 రాంబాబు ఒరిస్సా మల్కానిరి జిల్లా. ఏ 2 కట్ల వివేక్ రెడ్డి ఘట్కేసర్ మేడ్చల్ జిల్లా(హన్మకొండ) వీరిద్దరిని అరెస్ట్ చేశారు. మూడో నిందితుడుగా ఉన్నటువంటి ఏ 3 దగ్గుమల్లి మధు కిరణ్ మేడిపల్లి, మేడ్చల్ జిల్లా (హన్మకొండ). పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎక్సైజ్ శాఖ అన్ని రకాల టీములు ఎక్సైజ్ లు సిబ్బంది ప్రత్యేక దాడులు నిర్వహిస్తూ మంచి ఫలితాలను రాబడుతున్నారని వారందరినీ అభినందిస్తున్నట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. అక్రమ రవాణాపై నిఘా పెడుతూ నిరంతరం దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి
# ఆర్థిక సహాయం



మంథని( ప్రశ్న న్యూస్) తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు రాయి ప్రకాష్ కూతురి వివాహ విషయం తెలుసుకున్న మిత్రులు ఒక్కటై సోమవారం ప్రకాష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాల్య మిత్రులంత ప్రకాష్ కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సహాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుని కూతురి వివాహ ఖర్చుల నిమిత్తం రూ.58 వేల రూపాయలను పోగుచేసి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం చేసిన బాల్య మిత్రులకు రాయి ప్రకాష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు దుమ్మని లక్ష్మణ్, నీలం రమేష్, కొంతం అనిల్, బండ మొగిలి, ఆర్ల బాపు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) ప్రపంచ నర్సుల దినోత్సవం వేడుకలు రాందేవరావ్ ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించారు. సోమవారం నర్సుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా లక్ష్మీ కమలాకర్ ముఖ్యఅతిథిగా హార్టికల్చర్, రేఖ తెరపి గ్రాండ్ మాస్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనది. నర్సులు అందించే సేవలు దైవీకమైనవి. అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానం. ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుంది. గత 17 సంవత్సరాలుగా ఇంటర్నేషనల్ నర్సింగ్ దినోత్సవాన్ని అత్యంత ఉన్నతంగా, వైభవంగా జరుపుతున్నాము అని అన్నారు. కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారం. అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతి గారిని, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మొరే సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్లెడ్జ్ ను రాందేవ్ అసిస్టెంట్ నర్సింగ్ సువరింటెండెంట్ పి.శోభ రాణి అందరితో విజయవంతంగా చేయించడం జరిగింది. కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదుని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.

# పుష్కరాల్లో సామాన్యులకు సౌకర్యాలు అక్కర్లేదా..

- సరస్వతీ పుష్కరాలను నీర్వీర్యం చేస్తున్న మంథని ఎమ్మెల్యే
- ఉద్యమం సమయంలో పుష్కరాలను ఘనంగా జరుపుకున్నం
- ఒక్క విఐపీలకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పిస్తే ఎట్లా
- పుష్కరాల పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






మంథని ( ప్రశ్న న్యూస్) పన్నెండ్లకోసారి వచ్చే సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానాలకు వచ్చే సామాన్యులకు కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గు చేటు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆసహనం వ్యక్తం చేశారు. ఈ నెల 15 నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్పూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరినదిలో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన పుష్కర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానుండగా ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇద్దరూ కలిసి సరస్వతీ పుష్కరాలను నిర్వీర్యం చేసిండ్లని ఆయన ఆరోపించారు. గోదావరినది ఒడ్డున సరస్వతీ అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కర పనులు ఎలా చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండగా ఆయన సతీమణి ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గా ఉందని, వీరిద్దరు సరస్వతీ పుష్కరాలను ఘనంగా నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఉన్నా ఆ విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సరస్వతీ పుష్కరాలు గతంలో రాజమండ్రిలోమాత్రమే జరిగేవని, తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ డిమాండ్ మేరకు గోదావరినదిలో పుష్కరాలు జరుపుకునే అవకావం వచ్చిందని, 2013లో సరస్వతీ పుష్కరాలను ఘనంగా జరుపుకున్నామని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుపుకునే సరస్వతీ పుష్కరాలపై మంథని ఎమ్మెల్యే పట్టింపులేమి దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. పుష్కరాల నిర్వహణపై ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గత ఏడాది సెప్టెంబర్లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించగా మంథని ఎమ్మెల్యే ఈ ఏడాది జనవరిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారని, పలుమార్లు రివ్యూ మీటింగ్లు నిర్వహించినా పనులు పూర్తికాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పుష్కరాలకు లక్షలాది మంది తరలివచ్చే సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. స్నానాలు చేసేందుకు వసతులు లేవని, టాయిలెట్లు, అపరకర్మ మండపం పూర్తి చేయలేదన్నారు. కేవలం వీఐపీలకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని, ఈ పుష్కరాలకు సామాన్యులకు అనుమతిస్తరా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. సాక్ష్యాత్తు సరస్వతీ అమ్మవారు ఆవిర్భవించిన చోటునే పుష్కరాలు ప్రారంభం అవుతాయని చెప్తున్నారని, అక్కడ మాత్రం వీఐపీలకు సకల సౌకర్యాలు కల్పించారని ఆయన ఎద్దేవా చేశారు. వీఐపీలకు అంగరంగ వైభవంగా గుడారాలు ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి వస్తుండ్లని హెలీప్యాడ్ను పూర్తి చేశారని, వసతులు కల్పించారని ఆయన వివరించారు. పుష్కర పనులను ఎలాంటి నైపుణ్యం లేనివాళ్లకు అప్పగించారని, అధికారులు క్వాలిటీ చేయడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మంథని ఎమ్మెల్యే ఆయన సతీమణి పుష్కరాలను పవిత్రంగా నిర్వహించాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనులు, ఏర్పాట్లను చూస్తే ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే ఉన్నాడని, ప్రజల ఆకాంక్ష, మనోభావాలను గౌరవించడం లేదన్నారు. పలుమార్లు రివ్యూ మీటింగ్లు కమీషన్ల కోసమే పెట్టారని, ఈ క్రమంలోనే నాణ్యత లేని పనులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. సరస్వతీ పుష్కరాల్లో జరిగిన పనులపై క్వాలిటీ పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర విచారణ జరిపించడంతో పాటు పనులకు సంబంధించిన నిధులు, పనులు, టెండర్ల జారీ ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుష్కరాల్లో సామాన్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో తాము బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం చిలిపి చేడ్ మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సు గౌతపూర్ గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. ఎస్సీ కాలనీ నీటి సమస్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద చిల్పి చేడ్ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధిత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 16 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 13 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. దరిపల్లి సంతోష వికలాంగురాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తనకు అవకాశం కల్పించాలని కలెక్టర్కు విన్నవించారు. అర్హత మేరకు చర్యలు చేపడతామని చెప్పారు. ఎస్సీ కాలనీలో నీటి సమస్యపై కలెక్టర్ స్పందిస్తూ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ సహదేవ్, కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తాసిల్దార్ సింధుజ సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రేణుకా మాత కల్యాణం

- అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్





మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాత జమదగ్నిల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాత ఆలయ ప్రాంగణంలో రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కనులవిందుగా శ్రీ రేణుకా మాత జమదగ్నిల కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ ఆలయ పూజారి కృష్ణ శర్మ మంత్రోచ్చాహరణలతో కళ్యాణ మహోత్సవం జరుగగా కళ్యాణం పై గౌడ సంఘ సభ్యులు పాల్వంచ సభిత శ్రీధర్ గౌడ్ దంపతులు కళ్యాణం పై కూర్చుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉదయం అమ్మ వారికీ ఆలయ పూజారి చల్లూరి కృష్ణ అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నల్గొండ చౌటుప్పల్ కు చెందిన అనిత శేఖర్ గౌడ్ లు అమ్మ వారికీ బంగారు ముక్కు పుడక ను అందజేశారు. కళ్యాణ మహోత్సవంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ లుపాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను అయన అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఉత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, శివ కుమార్ గౌడ్ , గౌడ సంఘ సభ్యులు రామకృష్ణ గౌడ్, దుర్గ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు పంతులు హరీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్, అరుణ్ గౌడ్, మలావత్ అంజా, కురుమ మానయ్య, జిల్లా నాయకులు నారాయణరెడ్డి, వెల్మకన్నె రాజేందర్, గుండం శంకర్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, రామా గౌడ్, పాపా గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్, గణేష్ గౌడ్, నారగౌడ్, శేఖర్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్, క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలు జూలకంటి సంగమేశ్వర్, ప్రభాకర్, దేవన గారి శేఖర్, సొసైటీ చైర్మన్ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన

# 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'

టాలీవుడ్ నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే, ఈ సినిమా మే 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే.. ప్రైమ్ వీడియోలో ఈ సినిమాను వదిలారు మేకర్స్.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వైజయంతి(విజయశాంతి) సిన్సియర్ ఐపీఎస్ ఆఫీస్. ఆమెకు ఒక్కకానొక్క కొడుకు అర్జున్(కల్యాణ్‌రామ్). అర్జున్‌ని ఎలాగైనా ఐపీఎస్ ఆఫీసర్‌గా చూడాలనేది వైజయంతి కల. అందుకు తగ్గట్టే తనను ఐపీఎస్ చదివిస్తుంది. ట్రైనింగ్ కోసం ఢిల్లీ పంపిస్తుంది. ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుకొని తిరిగిరావాల్సిన అర్జున్.. వెళ్లిన అయిదోరోజే తిరిగి వచ్చేస్తాడు. కారణం తన తండ్రి మరణం. నావీ అధికారి అయిన తన తండ్రి సముద్రంలో ప్రమాదవశత్తూ మరణించాడని పోలీసులు చెబుతారు. నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు.. అదో హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్.. తన తండ్రిని చంపిన వ్యక్తులపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ.. అర్జున్‌ని వైజయంతి వారిస్తుంది. చట్టప్రకారం దోషులకు శిక్షపడేలా చేస్తానని, నువ్వు ఐపీఎస్ పూర్తి చేయాలని చెప్పి కొడుకుని మళ్లీ ట్రైనింగ్‌కి పంపించేస్తుంది. ఏడాది తర్వాత అర్జున్ ట్రైనింగ్ ముగించుకొని తిరిగొస్తాడు. తన తండ్రి కేసుకు సంబంధించిన జడ్జిమెంట్ ఆరోజే. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశత్తే జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుంచి బయటకొస్తూనే వైజయంతిని అవమానంగా మాట్లాడతారు. అన్యాయం ముందు చట్టం, న్యాయం ఓడిపోవడం కళ్లారా చూస్తాడు అర్జున్. తన కళ్లముందే తల్లిని అవమానిస్తుంటే భరించలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది.

కోర్టు ఎదురుగానే హంతకుడ్ని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలో 41మందిని నరికి చంపేస్తాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు కంటిముందే హంతకుడుగా మారడం చూసిన వైజయంతి నిశ్చేష్టురాలైపోతుంది. గూండాగా మారిన కొడుకు మీదే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి విడదీసిన ఈ తల్లీబిడ్డలు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి సాధించిందేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# ఇక అలాంటి పాత్రలు చేయను

కొన్ని సినిమాలు నటీనటుల మనస్తత్వాల్లో కూడా మార్పును తెస్తుంటాయి. 'కేసరి 2' సినిమా వల్ల నటి అనన్య పాండేకు అలానే జరిగిందట. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనలో వచ్చిన మార్పు గురించి అనన్య మీడియాతో మాట్లాడింది. 'కెరీర్ తొలినాళ్లలో ఎలాంటి పాత్రలు ఎంచుకోవాలో తెలిసేది కాదు. అందుకే అన్నీ బబ్లీ కేరక్టర్లే చేశాను. అందులో కామెడీ, గ్లామర్ పాత్రలే ఎక్కువ.అయితే.. రీసెంట్‌గా 'కేసరి 2'లో నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర చేశాను. ఆ పాత్రలో నన్నునేను చూసుకున్న తర్వాత నటిగా నాలో చాలా మార్పు వచ్చింది. ముఖ్యంగా ఎలాంటి కథలు ఎంచుకోవాలో తెలిసొచ్చింది. 'కేసరి 2'లో నేను చేసిన పాత్ర నాకొక సవాల్. నటిగా నా పొటెన్షియాలిటీని తెలియజెప్పిందా పాత్ర. ఇకనుంచి సునాయాసంగా నటించగలిగే పాత్రల్ని చేయను. సవాలు విసిరే పాత్రలే చేస్తా. అవకాశాలు తగ్గినా పర్లేదు.' అంటూ చెప్పుకొచ్చింది అనన్య పాండే.



## నటుడు విశాల్ ఆరోగ్యంపై

# స్పందించిన టీమ్



నటుడు విశాల్ ఆదివారం విల్లుపురంలో జరిగిన మిస్ కూవగం 2025 కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు ఒక్కసారిగా వేదికపై కుప్పకూలిపోయిన విషయం తెలిసిందే. దీనితో ఆయన ఆరోగ్యంపై పలు అనుమానాలు నెలకొన్నాయి. అయితే, విశాల్ టీమ్ తాజాగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై స్పష్టతనిచ్చింది. విశాల్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. వడదెబ్బ లేదా అలసట కారణంగా ఆయన అస్వస్థతకు గురయ్యారని ప్రాథమికంగా భావిస్తున్నారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్య సమాచారం తెలియజేస్తామని వారు పేర్కొన్నారు. కాగా, విశాల్ త్వరగా కోలుకోవాలని అభిమానులు మరియు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షిస్తున్నారు. కొన్ని నెలల క్రితం డెంగ్యూ నుండి కోలుకున్న విశాల్ మళ్లీ అస్వస్థతకు గురికావడం అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అయితే, ఆయన టీమ్ క్లారిటీ ఇవ్వడంతో అభిమానులంతా ఊపిరి పీల్చుకున్నారు.




## ప్రదీప్ రంగనాథన్ కొత్త మూవీ..
## విడుదల తేదీ ప్రకటించిన నయనతార

తమిళ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వదిలేసి వరుస సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ నటుడు రీసెంట్‌గా డ్రాగన్ సినిమాతో మరో హిట్‌ని అందుకున్నాడు. అయితే తాజాగా ప్రదీప్ మరో రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే ప్రేమలు భామ మమితా బైజుతో డ్యూడ్ అనే సినిమా చేస్తున్న ప్రదీప్ తాజాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ప్రదీప్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ప్రదీప్ రంగనాథన్‌తో పాటు, సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షా రా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని పంచుకున్నారు. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో సాగే ఈ సినిమాను సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు నయనతార ప్రకటించింది. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఆమె తెలిపారు. ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్ ప్రేమ కోసం ఒక ప్రత్యేకమైన మొబైల్ గాడ్జెట్‌ను ఉపయోగించి 2035 సంవత్సరం వరకు టైమ్ ట్రావెల్ చేసే వ్యక్తి పాత్రలో కనిపించనున్నారు.

## నీమాటే నచ్చే..

# మది మరుమైల్లె విచ్చే..

డా.రాజేంద్రప్రసాద్, అర్చన ముఖ్య తారలుగా, రూపేష్, ఆకాంక్షసింగ్ జంటగా.. పవన్ ప్రభ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'షష్టిపూర్తి'. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఇళయరాజా ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే ఈ సినిమాలోని రెండు పాటలను మేకర్స్ విడుదల చేశారు.ఈ క్రమంలోనే ఆదివారం మూడో పాటను విడుదల చేశారు. 'రాత్రంతా రచ్చే.. మరి నువ్వంటే పిచ్చే.. నీమాటే నచ్చే.. మది మరుమైల్లె విచ్చే..' అంటూ సాగే ఈ పాటను చైతన్యప్రసాద్ రాయగా యువన్‌శంకర్‌రాజా, నిత్యశ్రీ ఆలపించారు. ఈ సందర్భంగా యువన్ శంకర్‌రాజా మాట్లాడుతూ 'మా నాన్న సంగీత దర్శకత్వంలో ఈ తెలుగు పాట పాడినందుకు ఆనందంగా ఉంది. తెలుగులో నేను పాడిన తొలి పాట ఇది. ఇది చాలా కూల్ సాంగ్. కచ్చితంగా అందరికీ నచ్చుతుంది.' అని తెలిపారు. యువన్ ఈ పాటను అద్భుతంగా పాడారని, ఇప్పటివరకూ విడుదలైన రెండు పాటలు ఒకెత్తయితే.. ఈ పాట మరో ఎత్తని, ఫుల్ రొమాంటిక్ జోష్‌లో ఈ పాట ఉంటుందని, కళాదర్శకుడు తోట తరణి ఈ పాట కోసం నాలుగు సెట్లు వేశారని దర్శక, నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: రామ్.



## వేములవాడ గౌడ సత్రం డైరెక్టర్‌గా
# సంగనగారు రవీందర్ నియామకం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్రం,భవన ట్రస్ట్ డైరెక్టర్‌గా సంగనగారు రవీందర్ గౌడ్‌ను నియమించారు. ఈ మేరకు సోమవారం సత్ర భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, ట్రస్ట్ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని, సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన గౌరవ అధ్యక్షుడు తల్వార్ సుమన్ గౌడ్‌కి, అధ్యక్షుడు మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఇప్పటివరకు సుమారు 2,760 సభ్యత్వాలు నమోదు కాగా, మరిన్ని దాతలు ముందుకు వచ్చి సత్రానికి తోడ్పాటు అందించాలని కోరారు. దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో స్థాపించబడిన ఈ సత్ర భవనంలో భక్తుల కోసం నిత్య అన్నదానం, వసతి గదులు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

# గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- గోశాల షెడ్లలో ఫాగర్స్ (నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలి
- జీవాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలి
- షెడ్లలో నిలువ చేసిన గడ్డిని తరలించి కోడెలకు కేటాయించాలి
- జిల్లా కలెక్టర్: సందీప్ కుమార్ ఝూ
- శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో ఆకస్మిక తనిఖీ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని గోవుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, సౌకర్యాలను పరిశీలించి, వాటి సంఖ్య పై ఆరా తీశారు. అనంతరం



కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ ఎండా కాలం నేపథ్యంలో గోవుల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత, తాగునీరు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వాటికి టీకాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. గోవుల వయసు ఆధారంగా గోవుల వయసు ఆధారంగా వాటిని వివిధ షెడ్ లలో పెట్టాలని, గోశాలలోని షెడ్లలో ఫాగర్స్ (నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని గోవులకు సరిపడా పచ్చిగడ్డిని మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ తో కూడిన పరికరాన్ని పెట్టాలని తద్వారా కోడెల పంపిణీ అనంతరం వాటి యొక్క లొకేషన్ ట్రాకింగ్ చేయవచ్చని పేర్కొన్నారు. వీటిని త్వరితగతిన సేకరించాలని అధికారులు సూచించారు. అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఏఈవో శ్రీనివాస్, గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# చల్మెడ పరామర్శ
## – ప్రగాఢ సానుభూతి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు గుండా రాజశేఖర్ గౌడ్ సతీమణి వరలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,మారం కుమార్, సీనియర్ నాయకులు నరాల దేవేందర్,మల్లేశం,తదితరులు ఉన్నారు.

## వేములవాడలో ఘనంగా
# 2569వ బుద్ధ జయంతి వేడుకలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం 2569వ బుద్ధ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.వేదికపై ప్రసంగించిన సంఘాల నాయకులు మాట్లాడుతూ, బుద్ధుడు క్రీస్తుపూర్వం 563లో లుంబినిలో జన్మించి, రాజసంస్థలో పుట్టినా, రాజ్యభారం వదిలి ధ్యాన మార్గాన్ని ఎంచుకున్నారని గుర్తు చేశారు. బుద్ధుని బోధనలు శాంతి, కరుణ, జ్ఞానం,ధ్యానంపై ఆధారపడినవని,ఇవే నేటి సమాజానికి అవసరమైన విలువలుగా పేర్కొన్నారు. కోరికల కారణంగా అశాంతి వస్తుందని,ధ్యానంతోనే మానవుడు శాంతిని పొందగలడని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుండా థామస్,గుడిసె మనోజ్ కుమార్,మూలే కిషోర్,జింక శ్రీధర్,సుంకరి శ్రీకాంత్ యాదవ్,శ్రీహరి ముదిరాజ్, మహేష్,నేదురి రాజు,లక్కే సాగర్,కుమ్మరి నరేష్, అలువాల రాము,పొత్తూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా
# 2569వ బుద్ధ జయంతి వేడుకలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం 2569వ బుద్ధ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. వేదికపై ప్రసంగించిన సంఘాల నాయకులు మాట్లాడుతూ, బుద్ధుడు క్రీస్తుపూర్వం 563లో లుంబినిలో జన్మించి, రాజసంస్థలో పుట్టినా, రాజ్యభారం వదిలి ధ్యాన మార్గాన్ని ఎంచుకున్నారని గుర్తు చేశారు. బుద్ధుని బోధనలు శాంతి,కరుణ, జ్ఞానం,ధ్యానంపై ఆధారపడినవని,ఇవే నేటి సమాజానికి అవసరమైన విలువలుగా పేర్కొన్నారు. కోరికల కారణంగా అశాంతి వస్తుందని,ధ్యానంతోనే మానవుడు శాంతిని పొందగలడని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుండా థామస్,గుడిసె మనోజ్ కుమార్,మూలే కిషోర్,జింక శ్రీధర్,సుంకరి శ్రీకాంత్ యాదవ్,శ్రీహరి ముదిరాజ్, మహేష్,నేదురి రాజు,లక్కే సాగర్,కుమ్మరి నరేష్, అలువాల రాము,పొత్తూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడకు కొత్త విద్యుత్
# సబ్ స్టేషన్లు మంజూరు చేయండి

– ఉప ముఖ్యమంత్రి భట్టిని కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ నియోజకవర్గం పరిధిలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో, తిప్పాపూర్ వద్ద నూతనంగా 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. సోమవారం ఆయన హైదరాబాదులో భట్టిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతోంది. అలాగే తిప్పాపూర్ పరిధిలో రైతులు,పట్టణ ప్రజలు అధికంగా ఉంటున్నారు. అందువల్ల నూతన సబ్ స్టేషన్ మంజూరు వల్ల లో-ఓల్టేజ్ సమస్యలు లేకుండా,నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుంది," అని తెలిపారు.ఇటీవల వేములవాడ నియోజకవర్గంలో 10 సబ్ స్టేషన్లు మంజూరు చేయడం పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే కొన్ని సబ్ స్టేషన్‌లకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో శంకుస్థాపన కార్యక్రమానికి భట్టిని ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్టు ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

# మన నర్సులు ఆరోగ్య దేవతలు

- జేవీవీ నాయకుడు ప్రసాదరావు
- ఆపరేషన్ సిందూర్ లో తమవంతు పాత్ర పోషించడానికి సిద్ధం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ప్రిస్క్రిప్షన్ లో లేకపోయినా దయ, కరుణ, ఓదార్పు, భరోసా ఇచ్చే సంరక్షకులు నర్సులని, వారు ఆరోగ్య సంరక్షణకు గుండెకాయ లాంటి వారని జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ నాయకుడు వరప్రసాద రావు అన్నారు. సోమవారం గౌడవెల్లి సాకేత్ ప్రణామంలో జరిగిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ ఇచ్చిన స్ఫూర్తితో ఆపరేషన్ సిందూర్ లో అవసరం అయితే తమవంతు పాత్ర పోషించడానికి తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్లు సిద్ధంగా ఉన్నారని , పాకిస్తాన్ కు దీటుగా బదులిస్తున్న మన సైన్యానికి సేవలందించేందుకు సిద్ధపడ్డారని అభినందించారు. ఈ సందర్భంగా సాకేత్ ప్రణామంలో పనిచేస్తున్న నర్సులు నక్షత్ర , శివకుమారిలను శాలువాలతో సత్కరించారు. అనంతరం స్థానిక సీనియర్ సిటిజన్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వల్లభేంద్రరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు కె. ఎమ్. కుమారి మాట్లాడుతూ సాకేత్ ప్రణామంలో నివసిస్తున్న వృద్ధుల పట్ల త్యాగం , ప్రేమ, కరుణ కలిగి ఉండాలని నర్సులను కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణరాజు, రామ్మోహనరావు, శ్రీరామ్మూర్తి నాయుడు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో భారీగా కాంగ్రెస్ చేరికలు

– ప్రభుత్వ విప్ ఆది ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్,బీఎస్పీ నేతల చేరిక



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో భారీగా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుమారు 50 మంది బీజేపీ, బీఆర్ఎస్,బీఎస్పీకి చెందిన నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలోకి అడుగుపెట్టారు. వీరిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



స్వయంగా పార్టీ తీర్థం పుచ్చారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయం. నేటి నుంచి ఈ నాయకులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులే. ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చెప్పే వారధిగా పనిచేయాలి," అని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతోందని చెప్పారు. "రాష్ట్రాన్ని ఆర్థికంగా తిరిగి గాడిలో పెట్టడంలో సీఎం కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం,రూ.500కి గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నారు," అని వివరించారు.వేములవాడ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేశామని, ఎడమ కాలువ పూర్తయిన వెంటనే నిమ్మపల్లికి నీరు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల కింద 4,696 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు.రాజన్న ఆలయ అభివృద్ధిపై మాట్లాడుతూ "గత ప్రభుత్వాలు చెప్పినట్టు చేయలేదు. ఇప్పుడు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.శృంగేరి పీఠం అనుమతితో ఆలయ విస్తరణ జరుగుతోంది. భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం," అని వివరించారు.ఆలయ అభివృద్ధిలో రాజకీయాలకు తావు లేకుండా అందరి సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

# నేటి తరానికి బుద్ధుని సందేశాలు అవసరం

- బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి : చల్మెడ లక్ష్మీ నరసింహారావు
- బుద్ధ పౌర్ణమి వేడుకలో పాల్గొన్న చల్మెడ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,చందుర్తి మండలం,లింగంపేట గ్రామ శివారులోని "చార్వాక ట్రస్ట్" ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బుద్ధ పౌర్ణమి వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బుద్ధుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గౌతమ బుద్ధుడు అనుసరించిన అహింస,సత్యం,తత్త్వజ్ఞానం అనే మార్గాలు సమాజానికి మార్గదర్శకాలు. నేటి తరానికి బుద్ధుని సందేశాలు అవసరం" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, చార్వాక ట్రస్ట్ వ్యవస్థాపకులు దప్పుల అశోక్,నాయకులు ఇస్మాయిల్,ట్రస్ట్‌కు చెందిన వృద్ధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో శాసన మండలి
# డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్

– ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని సోమవారం శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ దర్శించునేందుకు విచ్చేయగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణమడపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి,లడ్డూ ప్రసాదం అందజేశారు.

# కొత్తవి వద్దు.. పాతవి ముద్దు

**- రెడీమేడ్ ఇండ్లు అంటేనే మక్కువ**

**- పాత ఇండ్లు కొననీకే శ్రద్ధ చూపుతున్న ప్రజలు**

**- కొత్త అపార్ట్మెంట్ల పేరుతో దోచుకుంటున్న బిల్డర్లు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కరోనా తరువాత ప్రతి ఒక్కరి జీవితం పూర్తిగా మారిపోయింది. ఈ సమయం నుంచి ప్రతి ఒక్కరూ సొంతంగా ఇల్లు, వాహనం ఉండాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది సొంత ఇల్లు నిర్మించుకోవడంతో పాటు అపార్టు మెంట్లలో ప్లాట్ కొనుగోలు చేస్తున్నారు. అయితే సరైన ఆదాయం లేనివారు పాత ఇళ్లను కొనుగోలు చేస్తున్నారు. 2018-19 సంవత్సరం కంటే 2024-25 సంవత్సరానికి 5 శాతం పెరిగినట్లు ఇంటిగ్రేటేడ్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ స్క్వేర్ యార్డ్స్ నివేదిక తెలిపింది. ఈ కాలంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందినా మరోవైపు కొత్త ఇళ్లతో పాటు పాత ఇళ్లను కూడా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే కొత్త ఇళ్ల కంటే పాత ఇళ్లు ఎందుకు కొనుగోలు చేస్తున్నారంటే? 2020 సంవత్సరం వరకు హైదరాబాద్ తో పాటు ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు అందుబాటులో ఉండేవి. కానీ కరోనా తరువాత పరిస్థితి మారిపోయింది. చాలా మంది సొంత ఇల్లు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు సొంతంగా ఇళ్ల నిర్మించుకోవడం కంటే రెడీమేడ్ గా ఉన్న ఇళ్లు కొనుగోలు చేయడానికే ఆసక్తి చూపారు. అయితే కొత్తగా అపార్ట్ మెంట్ లో ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపినా వాటి ధరలు అమాంతం పెరగాయి. దీంతో ఆదాయం తక్కువగా ఉన్న వారు సెకండ్ హ్యాండ్ ఇళ్ల కోసం ఆరా తీయడం మొదలు పెట్టారు. మరోవైపు చాలా మంది లగ్జరీ గృహాలను నిర్మించుకోవాలని అనుకోవడంతో మిడిల్ క్లాస్ పీపుల్స్ సెకండ్ హ్యాండ్ ఇళ్లను కొనుగోలు చేయాలని అనుకుంటున్నారు. ఈ పరిస్థితి హైదరాబాద్ లో కూడా ఉంది. రిజిస్ట్రేషన్ ప్రకారం 2024-2025 ఏడాదిలో మొత్తం 71వేల యూనిట్లు రిజస్ట్రేషన్ అయ్యాయి. వీటిలో 35 వేలు కొత్త ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఉంటే.. 36 వేలు సెకండ్ హ్యాండ్ రిజిస్ట్రేషన్లుగా నమోదయ్యాయి. 2024-25 సంవత్సరంలో మొత్తంగా ప్రైమరీ యూనిట్లు 49 శాతంగా ఉంటే ..

సెకండరీ యూనిట్ల శాతం 51 శాతంగా ఉంది. కొత్త ఇల్లు కంటే పాత ఇల్లు కొనుగోలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే వీటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కొత్త ఇళ్లు నిర్మించుకోవాలంటే అనువైన ప్రదేశం కావాలి. అంతేకాకుండా తాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నారు. అదే పాత ఇళ్ల సౌకర్యాలు ఉన్న ప్రాంతాల్లో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని అనుకుంటున్నారు. ఈ క్రమంలో పాత ఇళ్లకు డిమాండ్ పెరుగుతోంది.

అయితే పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు తెలుపుతున్నారు. రీసేల్ ప్రాపర్టీస్ లో ఎక్కువ శాతం మోసం జరుగుతూ ఉంటాయని అంటున్నారు.

పాత ఇల్లు కొనుగోలు చేసే ముందు వాటర్ లీకేజ్ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అందువల్ల పాత ఇల్లును వర్షా కాలంలో కొనుగోలు చేయడం వల్ల ఎలాంటి సమస్యలు ఉన్నా తెలిసిపోతుంది. పాత ఇల్లు కొనుగోలు చేసే సమయంలో మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా విక్రయదారుడిని నుంచి అసలు విషయాలు తెలుసుకోవాలి.

# ధాన్యం ఆరబోతకు రహదారులే గతి

**- కల్లాలు లేక ధాన్యం ఆరబోతకు కష్టాలు**

**- ప్రత్యామ్నాయం లేక రోడ్లపైనే ధాన్యం**

**- గతంలో కల్లాల నిర్మాణాలకు ముందుకురాని రైతులు**

**- ప్రాణాలు పోయే ప్రమాదం ప్రతీ సీజన్లోనూ ఇదే తంతు**

**- కొనుగోలు పూర్తయ్యే వరకు ధాన్యం రోడ్లపైనే ఉంటుంది.**



"ఆరుగాలం కష్టం రోడ్లపైకి వచ్చింది. పండించిన ధాన్యాన్ని అమ్మే ముందు తేమ లేకుండా చేసేందుకు ధాన్యాన్ని ఆరబెట్టాలి. ఇందుకోసం వారి వారి వ్యవసాయ భూములలో వరి కల్లాలను ఏర్పాటు చేసుకోవాలి. కానీ రైతులు అందుకు సుముఖంగా లేరు. ఒకప్పుడు రైతులు తమ వరి పొలాల్లోనే వరి కల్లాలని ఏర్పాటు చేసి ఆ వరి కల్లాలలో వరి ధాన్యం ఆరబోసేవారు.

కానీ గతంతో పోలిస్తే ప్రస్తుతం పుష్కలమైన సాగునీరు, నిరంతరాయ ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర కల్పించడంతో గత పదేళ్లలో సాగు నాలుగింతలు పెరిగింది. సాగుపై రైతాంగానికి ఆసక్తి పెరిగింది. వ్యవసాయ భూములకు రెక్కలొచ్చాయి. దీంతో ఎటు చూసినా రెండు సీజన్లలో మేడ్చల్ మండలం సస్యశ్యామలంగా కనిపిస్తోంది. అయితే పంటల సాగు పెరిగిన కొద్ది అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను రైతాంగం ఎంచుకోలేకపోయింది."

**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు ధాన్యం రోడ్లపైనే ఉంటుంది. ఆరుగాలం కష్టం రోడ్లపైకి వచ్చింది. పండించిన ధాన్యాన్ని అమ్మే ముందు తేమ లేకుండా చేసేందుకు ధాన్యాన్ని ఆరబెట్టాలి. ఇందుకోసం క్షేత్రాల్లో కల్లాలను ఏర్పాటు చేసుకోవాల్సి అవసరం ఉంది. కానీ రైతులు అందుకు సుముఖంగా లేరు. గతంతో పోలిస్తే పదేళ్లలో సాగు నాలుగింతలు పెరిగింది. మేడ్చల్ మండలంలో పుష్కలమైన సాగునీరు, నిరంతరాయ ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర కల్పించడంతో సాగుపై రైతాంగానికి ఆసక్తి పెరిగింది.

**కల్లాలపై రైతుల అనాసక్తి**

పంటలు పండించడం ఒక ఎత్తు అయితే అమ్మకాలు



చేయడం రైతులకు మరో ఎత్తు. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నప్పటికీ, సరైన సమయానికి కొనుగోళ్ళు జరగడం లేదు. దీంతోపాటు ధాన్యం అరబోత మరో పెద్ద సమస్యగా మారింది. ధాన్యం దిగుబడి భారీగా రావడంతో ఎటు చూసినా రోడ్లపై ఆరబోసిన ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. రోడ్లన్నీ ధాన్యం రాశులతో ప్రమాదకరంగా మారాయి. అయితే రైతుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని అప్పట్లో కేసిఆర్ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ క్షేత్రాల్లో కల్లాలను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించింది. రాయితీని కూడా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేసింది. అయితే అప్పట్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పథకం మధ్యలోనే ఆగిపోయింది. రైతులు కూడా క్షేత్రాలలో కల్లాలను నిర్మించుకోవడానికి ఆసక్తి చూపలేకపోయారు. మళ్ళీ ఈ పథకాన్ని పునరుద్ధరణ చేసే అవకాశాలు లేవు. కల్లాల నిర్మాణంతో సాగుభూమి కోల్పోతామని భావించిన రైతులు ముందుకు రాలేకపోయారు. దీంతో నేటికీ ధాన్యం ఆరబోతకు రోడ్లే గత్యంతరం అవుతున్నాయి.

**ప్రాణాలు తీస్తున్న ధాన్యం ఆరబోత**

ప్రాణాలను నిలిపే ఆహారమే ప్రాణాలను తీసే పరిస్థితి. ధాన్యం ఆరబోయడానికి రైతులకు మరోమార్గం లేక రోడ్లను ఎంచుకున్నారు. ఒక్కసారే ధాన్యం క్వింటాళ్ళుగా రావడంతో అందరు ఒకేసారి రహదారిపై ఆరబోస్తున్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా ఆరబోతకు వాడుతారు. దాదాపు నెల రోజులకు పైగా ధాన్యం రోడ్లపై వుంటుంది. కుప్పలుగా, సంచుల్లో నింపి, ఆరబోసి ఎటు చూసినా రోడ్లపై ధాన్యం కనిపిస్తుంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎక్కడో ఒకచోట ప్రమాదాలు సంభవిస్తూనే వుంటాయి. ప్రమాదాల దృష్ట్యా పోలీసులు హెచ్చరికలు చేసినా ధాన్యం రోడ్లపైనే వుంది.

# ఈటల ఇంటి వద్ద ఉద్రిక్తత

**- ఈటల ఇంటి ముట్టడికి యువజన కాంగ్రెస్ యత్నం**

**- భారీగా పోలీసు బందోస్తు**

**- కాంగ్రెస్ నేతల అరెస్ట్, పోలీస్టేషన్‌కు తరలింపు**





**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనా తీరును ఘోరంగా విమర్శిస్తూ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై యువజన కాంగ్రెస్ ఈటల ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది. మేడ్చల్ మున్సిపాలిటీ పూడూరు గ్రామ పరిధిలోని రింగురోడ్డు సర్వీసు రోడ్డు పక్కన ఉన్న ఈటల రాజేందర్ ఇంటి వద్ద సోమవారం ఉదయం నుంచే పోలీసులు భారీగా చేరుకొని బందోబస్తును ఏర్పాటు చేశారు. కండ్లకోయ, శామీర్‌పేట వైపుల నుంచి ఈటల రాజేందర్ ఇంటికి వచ్చే దారిలో కిలోమీటర్ దూరంలోనే బారికేడ్‌లను ఏర్పాటు చేసి, పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈటల రాజేందర్ ఇంటి వరకు యువజన కాంగ్రెస్ నేతలు వస్తే తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉండాలని బీజేపీ నేతలు భారీ ఎత్తున ఈటల ఇంటికి చేరుకున్నారు. బీజేపీ మేడ్చల్ రూరల్ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బద్ది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డితో పాటు బీజేపీ, బీజేవైఎం నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. ఇంటి బయట, సర్వీసు రోడ్డులో పెద్ద ఎత్తున ఈటలకు అనుకూలంగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. శామీర్‌పేట వైపు నుంచి కాంగ్రెస్ నేతలు వస్తున్నారని సమాచారం అందుకున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు కట్టెలు పట్టుకొని, పోలీసులను తోసుకుంటూ శామీర్‌పేట వైపు కొద్ది దూరం దూసుకెళ్లారు. కాగా యువజన కాంగ్రెస్ నాయకులు ఈటల ఇంటివైపు రాగా కిలోమీటర్ దూరంలో ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద కాంగ్రెస్ యువజన నాయకులను పోలీసులు అడ్డుకొని, డీసీఎంలో దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్‌వోటీ సీఐ శ్యాంసుందర్, దుండిగల్, సూరారం, మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లకు చెందిన ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, అదనపు బలగాలు పాల్గొన్నారు.

## 10 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్న జపాన్ ఎలక్ట్రానిక్ దిగ్గజం పానాసోనిక్!




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ జపనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం పానాసోనిక్ హోల్డింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థలో పనిచేస్తున్న వారిలో సుమారు 10,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు (లేఆఫ్) ప్రకటించింది. కంపెనీ లాభదాయకతను పెంచుకోవడం, కార్యకలాపాలను మరింత క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది సంస్థ మొత్తం ఉద్యోగులలో (సుమారు 2,30,000 మంది) దాదాపు 4 శాతానికి సమానం. ఈ ఉద్యోగాల కోతను మార్చి 2026 నాటికి పూర్తి చేయాలని పానాసోనిక్ లక్ష్యంగా పెట్టుకుంది. జపాన్‌లో 5,000 మంది, విదేశాల్లో మరో 5,000 మంది ఉద్యోగులను తగ్గించనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణ కోసం కంపెనీ సుమారు 896 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనుండగా, దీని ద్వారా 2029 మార్చి నాటికి 2.1 బిలియన్ డాలర్ల అదనపు లాభం ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా సేల్స్, పరోక్ష కార్యకలాపాల విభాగాల్లో సామర్థ్యాన్ని సమీక్షించిన తర్వాత ఈ కోతలు ఉంటాయని కంపెనీ తెలిపింది. నష్టాల్లో నడుస్తున్న వ్యాపారాలను మూసివేయడం, సైట్ల ఏకీకరణ, జపాన్‌లోని ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ వంటి మార్గాల ద్వారా ఈ తొలగింపులు అమలు చేయనున్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న మార్కెట్‌లో లాభదాయకత పెంచుకోవడానికి ఈ నిర్ణయం తప్పలేదని పానాసోనిక్ సీఈఓ యూకీ కుసుమి గతంలోనే తెలిపారు. ఈ నేపథ్యంలో తన వేతనంలో 40% తిరిగి ఇచ్చేస్తానని ఆయన ప్రకటించడం గమనార్హం. పానాసోనిక్ టీవీలు, రిఫ్రిజిరేటర్లు, మైక్రోవేవ్‌ల వంటి వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మార్కెట్ మందగించడం, ప్రత్యర్థులైన హేయర్, మిడియా వంటి సంస్థల నుంచి తీవ్ర పోటీ, లాభాల మార్జిన్లు తగ్గడం వంటి అనేక ఒత్తిళ్లు కూడా ఈ నిర్ణయానికి కారణాలుగా ఉన్నాయి. టెస్లా, మజ్దా, సుబారు వంటి సంస్థలకు బ్యాటరీలను సరఫరా చేసే కీలక విభాగమైన ఎలక్ట్రిక్ వాహన (%జుఎ%) డిమాండ్ మందగించడం కూడా పానాసోనిక్ బ్యాటరీ వ్యాపారంపై ప్రభావం చూపింది. అదనంగా, అమెరికా వాణిజ్య సుంకాల వంటి ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు కూడా పరిస్థితిని సంక్లిష్టం చేస్తున్నాయి, మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా, పానాసోనిక్ కృత్రిమ మేధ (AI), ఇంధన నిల్వ వంటి అధిక వృద్ధి రంగాలపై దృష్టి సారిస్తోంది. ఈ లేఆఫ్‌లు ప్రభావిత ఉద్యోగులపై గణనీయమైన ప్రభావం చూపనున్నప్పటికీ, కంపెనీ దీర్ఘకాలిక పోటీతత్వాన్ని నిలబెట్టుకోవడానికి ఈ చర్యలు అవసరమని భావిస్తోంది.

## మే 13 నుంచి బీజేపీ తిరంగా యాత్ర

**- 'ఆపరేషన్ సిందూర్' విజయం తర్వాత బీజేపీ నిర్ణయం**

**- మే 13 నుంచి 23 వరకు దేశవ్యాప్త 'తిరంగా యాత్ర'**

**- మోదీ నాయకత్వం, సైనిక పరాక్రమంపై ప్రచారం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన నేపథ్యంలో, బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 'తిరంగా యాత్ర' పేరుతో భారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. మే 13న ప్రారంభం కానున్న ఈ యాత్ర, 11 రోజుల పాటు అంటే మే 23 వరకు కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ పటిమతో పాటు, భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలను, పరాక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ 'తిరంగా యాత్ర' యొక్క ముఖ్య ఉద్దేశమని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఈ యాత్ర నిర్వహణ, ప్రణాళికపై చర్చించేందుకు బీజేపీ అగ్రనాయకత్వం వరుస సమావేశాలు నిర్వహించింది. ఆదివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. అనంతరం సోమవారం నాడు నడ్డా.. పార్టీ నేతలు తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో మరోసారి సమావేశమై యాత్రకు సంబంధించిన తుది ప్రణాళికను ఖరారు చేశారు. దేశవ్యాప్తంగా జరగనున్న ఈ 'తిరంగా యాత్ర'లో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు, పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేయాలని బీజేపీ భావిస్తోంది. కేంద్ర మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ యాత్రలో చురుగ్గా పాల్గొంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## తెరుచుకోనున్న 32 విమానాశ్రయాలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) :** ఆపరేషన్ సింధూర్ తరువాత ఏర్పడిన ఉద్రిక్తతలతో తాత్కాలికంగా మూసివేసిన 32 విమానాశ్రయాలు తెరవాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి మే 15 ఉదయం 5.29 గంటల వరకు మూసివేయాలని మే 7న నిర్ణయించిన 32 విమానాశ్రయాలు తెరుచుకోనున్నాయని ఏఏఐ తెలిపింది. తక్షణం ఆ విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తున్నాయి, సేవలు అందిస్తాయని ంంఎ ఓ ప్రకటనలో తెలిపింది. దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలోని 32 విమానాశ్రయాలను తెరవడానికి ఎయిర్‌మెన్‌కు విమానాశ్రయ అధికార సంస్థ సోమవారన నోటీసు జారీ చేసింది. ఈ 32 విమానాశ్రయాలలో అంబాలా, అమృత్‌సర్, అధంపూర్, అవంతిపూర్, బఠిండా, భుజ్, హల్వారా, హిండన్, బీకనీర్, చండీగఢ్, జైసల్మేర్, జమ్మూ, జామ్‌నగర్, శ్రీనగర్, కాండ్లా, కాంగ్రా (గగ్గల్), జోధ్‌పూర్,కేశోద్, కిషన్‌గఢ్, లేహ్, లూధియానా, కులు మనాలి (భుంతర్), ముంద్రా, నలియా, పఠాన్‌కోట్, పటియాలా, పోరుబందర్, రాజ్‌కోట్, సర్సావా, సిమ్లా, తోయిస్, ఉత్తరాలై ఉన్నాయి.ఇటీవల పాక్, భారత్ మధ్య కాల్పులు, ప్రతిదాడులతో ఇక్కడి నుంచి 200 కంటే ఎక్కువ విమాన సర్వీసులు రద్దయ్యాయి. భారతదేశంలోని వివిధ ప్రధాన ఎయిర్ లైన్స్ సైతం తమ ప్రయాణికులకు సలహాలు, సూచనలను జారీ చేశాయి. వారు తనిఖీ చేసుకుని, అనుగుణంగా తమ జర్నీని ప్లాన్ చేసుకోవాలని ఎయిర్ లైన్స్ సూచించాయి. మే 10న భారతదేశం, పాకిస్తాన్ మధ్య కాల్పుల, దాడుల విరమణ ప్రకటన చేశారు. అదేరోజు రాత్రి పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ దాడితో పాటు కాల్పులు జరిపింది. అయితే ఆదివారం (మే 11, 2025)న ఒూఅ వద్ద కు శాంతియుత పరిస్థితి నెలకొంది. పాక్ కాల్పుల విమరణ చేయడంతో ంంఎ ఇటీవల మూసివేసిన 32 విమానాశ్రయాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం, ఈ ఎయిర్‌పోర్టులు తక్షణమే అందుబాటులోకి రావాలి. "ఈ విమానాశ్రయాలు ఇప్పుడు వెంటనే పౌర విమానాల కార్యకలాపాలకు అందుబాటులో ఉన్నాయి. వాస్తవానికి మే 15న ఉదయం 5.29 గంటల వరకు ఈ విమానాశ్రయాలు మూసివేయాలని మొదట నిర్ణయించాం. అయితే ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాలు రీఓపెన్ చేయాలని ఏఏఐ నిర్ణయం తీసుకుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588